# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com September – October 2012



# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 29 సంచిక: 5

**సెప్టెంబర్ – అక్టోబర్ 2012**



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***N. Manohar Rao***
5804 Schindler Dr. South
Monmouth Jct. NJ 08852
(732) 208-4389
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Dr. Murty Bhavaraju***
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Kanaka Tatikola** and **Manohar Rao** representing TFAS Board of Trustees.


## మామాట

ఈ నెల ప్రత్యేకత మన తెలుగు చిన్నారి చిరంజీవి అఖిల, (న్యూ జెర్సీ బ్రిడ్జి వాటర్ దేవాలయంలో ప్రతీ ఆదివారం జరిగే తెలుగు స్కూల్ విద్యార్థిని) తెలుగులో వ్రాసిన కథ. వచ్చే తరం తెలుగు జ్యోతికి ఆశాకిరణం. ఈ చిన్నారిని స్ఫూర్తిగా తీసుకుని ఇంకా ఎందఱో తెలుగు పిల్లలు వారి రచనల్ని మాకు పంపిస్తారని ఆశిస్తున్నాం. తెలుగు లోనే వ్రాయాల్సిన అవసరం లేదు. దీనికి ఉదాహరణ చిరంజీవి నీహార్ పేరి వ్రాసిన ఇంగ్లీషు కథ. తెలుగు సాహిత్యాన్ని పక్కన పెడితే, కూచిపూడి నృత్యరీతులలో ఎంతో కృషి చేసి తెలుగు కళా రీతుల్ని తరువాతి తరాలకి అందించటానికి కృషి చేస్తున్న మన చిరంజీవి శైలజ మేడిచెర్ల గురించి చదవండి. చిన్న వయస్సులోనే ఆమె సాధించిన విజయాలు ఆమె ప్రతిభకు ముంజేతి కంకణాలు. ఈ చిన్నారులు వేస్తున్న చిన్న చిన్న అడుగులే ఈతరానికి ఆనందదాయకం, తరువాత తరాలకి మార్గదర్శకం అవుతాయి. ఈ రోజుల్లో ఎవరూ జీపీఎస్ లేకుండా కారు ఎక్కడం లేదు. అమెరికన్ ఆటో అసోసియేషన్ వాళ్ళు కూడా ట్రిప్ టిక్ లు ఇవ్వడం మానేసి వుంటారు. జీపీఎస్ గురించిన స్కెచ్ ఈ నెల భావరాజు భారతి గారి "దారి దేవత". ఇండియన్ రైళ్ళలో రకరకాలు గా అడుక్కునే వాళ్ళని గురించిన స్కెచ్ చింతపల్లి గిరిజా శంకర్ గారి "ఉదర నిమిత్తం". ఇది మన దేశంలో ఇంకా చావని ఇంగ్లీషు వ్యామోహం మీద చక్కటి చురక వేస్తుంది. పదో పన్నెండో పంచవర్ష ప్రణాళికల తరవాత కూడా మన దేశం పరిస్తితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుండడానికి కారణాల్ని విశ్లేషిస్తూ, భవిష్యత్తు విసిరే సవాళ్ళని వివరించే పరిశోధక వ్యాసం డాక్టర్ గవరసాని సత్యనారాయణ గారి "పంచవర్ష ప్రణాళికలే ప్రగతికి మార్గమా?". ఇది మనల్ని పడేస్తుంది. నంద గోపాలుని అమ్మ ప్రేమ గురించిన వ్యాసం శ్రీ మతి కాశీనాధుని రాధ గారి రచన "అమ్మ గోపెమ్మ". ఇంకా మానవుల దురాశ - జంతు వినాశనం పై వేమూరి వారి కలం మెరపులు, వైదేహి శశిధర్ గారు వ్రాసిన "కాశ్మీర దీపకళిక" పుస్తక పరిచయం. తమ్మినేని యదుకుల భూషణ్, ఇంద్రాణి పాల పర్తి , కామేశ్వరి భమిడిపాటి గార్ల కవితలు ఈ నెల తెలుగు జ్యోతి విరజల్లే కాంతి కిరణాలు. మీరు చదివి - మీ తోటివారితో చదివిస్తారు కదూ. చదవడమే కాదు మీ అభిప్రాయాల్ని, వీలయితే మీ సొంత రచ నల్ని మాకు పంపండి. మా మాటే కాదు – మీ మాటా తెలుగు జ్యోతికి ముఖ్యమే . మీ ఆలోచనల్ని అభిప్రాయాల్ని మాతో పంచుకుంటారని ఆశిస్తూ...

భవదీయుడు - దివాకర్

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| తెలుగు కవులు – చమత్కార కవిత్వం | 5 |
| TFAS దీపావళి సంబరాల ప్రకటన | 6 |
| దారి దేవత - భారతి భావరాజు | 8 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 9 |
| East by West - నీహార్ పేరి | 13 |
| ఉదరనిమిత్తం - చింతపల్లి గిరిజా శంకర్ | 17 |
| కాశ్మీర దీపకళిక - డా. వైదేహి శశిధర్ | 21 |
| పంచవర్ష ప్రణాళికలే - డా. గవరసాన సత్యనారాయణ | 24 |
| కొత్తస్నేహితురాలు - అఖిల అన్నదానం | 29 |
| కవితలు | 30 |
| మన కూచి పూడి.. మన శైలజ | 32 |
| అమ్మ గోపెమ్మ - కాశీనాధుని రాధ | 34 |


Cover: **అన్నమాచార్య** చిత్రకారుడు: **శ్రీ తురగా చలం**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and TFAS Members: I would like to report with great joy and humble pride that we conducted our Annual TFAS cultural competitions in a very successful manner on Saturday October 20, 2012. Close to 300 youth/adults from our Tri-State area participated in dance and music competitions. It was an amazing display of our talent. We express our sincere gratitude to parents and teachers for their tremendous hard work. This was a gentle assurance that our culture is being nurtured and will be carried to our future generations. The prizes for these competitions will be announced on November 10, 2012 Grand Deepavali celebrations. On that note, TFAS is gearing up for a grand our Deepavali Samabaralu on November 10, 2012 at East Brunswick Performance Arts Center. The Executive Committee is working very hard to put together a GALA show by our children, along with celebrities and musicians from Tollywood. As a tribute to Gurajada Apparao garu's 150th birthday, a special literary session will be held. The By Laws Committee appointments have been completed. TFAS EC member representatives will be working closely with the committee. We are also starting our preparation for 2013 Sankranthi and Trimurthy Day programs.

I, along with the rest of the trustees, thank you for your support and request you to attend Deepavali Program and make it a Grand success. Details on next page and on www.tfasnj.org

**మీ అందరికి దసరా మరియు దీపావళి శుభాకాంక్షలతో..**

Manju Bhargava - TFAS President

---

## తెలుగు కవులు - చమత్కార కవిత్వం

మన ప్రాచీన తెలుగు కవులు గొప్ప పండితులే కాదు, మహా చమత్కారులు కూడా. దీనికి దృష్టాంతాలు కోకొల్లలు. అడిదం సూరకవి, మల్లినాధ సూరి వంటి వారు చక్కటి చమత్కార కవిత్వం చెప్పేవారు. ఈ విషయంలో శ్రీ నాధ మహాకవి చాటు పద్యాలకి పెద్ద పీటే. మచ్చుకి కొన్ని చూద్దాం. అంటే రెండన్న మాట.

అడిదం సూర కవిగారి భార్య ఒకనాడు భర్తను అడిగిందట. మన చిరంజీవి బాచన్న మీదో పద్యం చెప్పమని. ఈ బాచన్న ఎవరో కాదు శుద్ధాంధ్ర రామాయణం వ్రాసిన బాల భాస్కరుడు. అయితే ఇక్కడ ఓ చిక్కుంది. బాచన్న గొప్ప అందగాడు. ఎంత అందగాడంటే – చిన్నపిల్లలు ఎవరైనా ఏడుస్తుంటే, "బాచన్నవస్తున్నా" డంటే టక్కున ఏడుపు ఆపేసే వారుట. కవిగారు బాగా ఆలోచించి ఇలా చెప్పేరు.

బాచా బూచుల లోపల
బాచన్నే పెద్ద బూచి  భావింపగన్
బూచిని చూచి రాత్రి  వెరతురు
బాచన్న ను చూచి పట్టపగలే వెరతుర్.

బూచిని చూసి జనం రాత్రే భయపడతారు గాని, బాచన్న ను చూసి అందరూ పగలు కూడా భయపడతారు గదా. అందువల్ల బాచన్నేబూచి కన్నా గొప్ప వాడు అని. పాపం కవిగారి భార్య చాల సంతోషించి వుంటుంది.

ఇతరులకి ఎల్లా వున్నా కొడుకు తల్లికి పాల వెల్లే కదా.

రఘువంశాది కావ్యాలకు వ్యాఖ్యానం వ్రాసిన గొప్ప కవి మల్లినాధ సూరి. ఈ కవిగారి భార్య ఆయనకు భోజనం పెడుతూ "నా మీదో పద్యం చెప్పమని" అడిగిందిట. కవిగారి గుండె గొల్లుమంది. కవిగారి భార్య అతిలోక సౌందర్యవతి. ఈ ప్రమద మీద పద్యం చెప్పినా చెప్పకపోయినా ప్రమాదమే. ఆయన గుండె ధైర్యం తెచ్చుకుని ఈ విధం గా చెప్పేడుట.

తింత్రిణీ దళ విశాల లోచనా
నింబ పల్లవ సమాన కుంతలా
మేరు మందర సమాన మధ్యమా
మల్లినాధ గృహిణీ విరాజితే

చింతాకుల వలె వెడల్పయిన కళ్ళు, మట్టి చిగుళ్ళకు సరివచ్చే కురులు, మేరు పర్వతాలను పోలిన నడుము కలదై మల్లినాధుని ఇల్లాలు విరాజిల్లుతోంది అని. అయినా కవిగారు సంతోషించాలి. ఇంత పెద్ద నడుముగల ఇంతి ఏ వజ్రాల వడ్డాణమో చేయించ మనలేదు. కవిగారి కొంప కోల్లెరయేది.

వేమన శతకాల్లోకూడా ఇలాంటి చమత్కారం కనిపి స్తుంది. "గొడ్డు పాల బితుక కుండ గొంపోయిన – పాలనీదు పళ్ళు రాలదన్ను" అని లోభి దరికి సహాయం కోసం చేరే వాళ్లని ఎగతాళి చేస్తాడు.

తెలుగు సాహిత్యం పాల సముంద్రం లాంటిది. వెతికే కొద్దీ ఇలాంటి ఆణిముత్యాలు దొరుకుతూనే వుంటాయి. మిగతా ముత్యాల గురించి తరవాత ముచ్చటించుకుందాం.

# Telugu Fine Arts Society

# తెలుగు కళా సమితి

## Deepavali Celebrations

**Venue: East Brunswick Performing Art Center,**
**200 Rues Ln, East Brunswick, NJ 08816**
**Date: Saturday, November 10th, 2012, Registration @ 3PM**



Malavika
(Nandi Award Winner)



Sri
Krishna



Udaya Bhanu

Ladies Special



**Fun filled cultural programs**
**By local talent groups**
**And great entertainment by**
**Tollywood's all time famous stars,**
**Comedians and play back singers!**



**Celebrating**
**150th birthday of**
**Mahakavi**
**Gurajada Appa Rao garu**

Tickets Info:
$20 - Member Adult (Limited Seats only)
$25 - Non Member Adult (Limited Seats only)
$15 - Kids & Participants
$100 - Family of Four Special (2 Adults & 2 Kids)
$50 - Special Seating one Adult ticket
Platinum - $1000, Gold - $500, Silver - $250
$1500 - Children Trophies Sponsor
$500 - Annadanam Sponsor
Visit www.tfas.net to purchase Online Tickets

**For more information visit www.tfas.net or contact:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Manju Bhargava | 973-983-0596 | Manohar Rao | 732-208-4389 | Srini Gandi | 732-221-8017 |
| Suresh Makam | 732-887-2064 | Bindu Madiraju | 732-609-1836 | Satya Nemana | 732-762-7104 |
| Ramesh Chandra | 732-900-2109 | Vasant Tanna | 732-319-8155 | Kanaka Tatikola | 908-720-5050 |

# ANAND & RAO TEAM

**Ready to serve your real estate needs !!!**

## Middlesex, Mercer, Somerset, Burlington, Monmouth & Ocean Counties

***NEW CONSTRUCTION!! SINGLE FAMILY HOMES FROM MID 300'S!!***

***ALSO 55+ NEW TOWN HOMES FROM HIGH 200'S***

**Selling:** **Call us for free market analysis of your home and our listing incentive!!! Take advantage of the spring home selling market and We'll get your Home SOLD!!! *FOR TOP DOLLAR $***

**Buying:** **We will do everything in our power to find you your dream home. If you want to sell your existing home and buy another home, we will guide you all the way. We are Top Rental Agents as well.**


Govind Anand
Nacharaju "Rao"
Sales Associates
ERA Properties Unlimited
301 North Harrison Street, Suite 31
Princeton, NJ 08540
Tel # 609-921-2200 (Off)
609-915-9441 (Direct George)
govindanand@hotmail.com
732-208-4389 (Direct Rao)
raobombay@gmail.com




## *Don't Delay Call Govind or Rao Today*

*" Our goal is to establish life long relationship with clients and their families"*

**EXPERIENCE, KNOWLEDGE & RESULTS OF 30 YEARS**
100'S OF HOMES LISTED AND SOLD IN MIDDLESEX, MERCER, SOMERSET, MONMOUTH, OCEAN & BURLINGTON COUNTIES

## దారి దేవత

భావరాజు భారతి

"దారి దేవత" అంటే, మా స్నేహితురాలు ప్రభ GPS (Global Positioning System)కి పెట్టిన మారు పేరు లేక మరో పేరు. కారులో ప్రయాణాలు మనందరికి ఎంత అలవాటున్నా, దారి తప్పినప్పుడు మాత్రం ఈ మధ్యనే వచ్చిన GPS నిజంగానే దారి చూపించే దేవతే! రూపురేఖలు లేకపోయినా మా కారులో ఉన్న దారి దేవతకి మేము పెట్టిన పేరు "జిప్సీ" (GPSy), అంటే ఏదో దారి పట్టుకుని, ఎలాగో ఒకలాగా మేము ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి, మేము కోరుకున్న చోటుకి తీసుకెళ్ళగలిగే నేర్పరన్నమాట. చక్కటి ఆడ గొంతు, స్వచ్ఛమైన మాట మా జిప్సీది. ఎన్నో సార్లు తను చెప్పిన దారిలో కాక వేరే దారిలో వెళ్ళడమో, వెళ్ళబోయి తప్పు ఎక్జిట్ తీసుకోవడం జరిగినప్పుడు కూడా చాలా ఓపికతో అమ్మకు మించిన సహనంతో, గొంతులో కోపం చికాకు చూపకుండా క్షణంలో ఇంకొక మార్గంలో వెళ్ళమని చెప్పడంలో మా జిప్సీ లాంటి "మనిషి" లేదనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. జిప్సి ఇంగ్లీష్ భాష మాత్రమేకాదు, స్పానిష్, ఇటాలియన్, ఫ్రెంచ్ మరెన్నో భాషలుకుడా మాట్లాడగలదు. ఏళ్లు దాటుతున్నా మా జిప్సీకి మాత్రం పాతికేళ్ళు దాటని పడుచు గొంతే!

ఒక సారి నేను కారులో కూర్చుని డ్రైవ్ చేసే ముందు, స్నేహితురాలు ప్రమోద ఇంటికి తీసుకెళ్ళమని అడ్రస్ తో మా జిప్సికి పురమాయించాను. సరిగ్గానే చెప్పాననుకున్నా. తీరా చూస్తే కొంతదూరం తిప్పి తిప్పీ చివరికి ఒక చిన్న సైజు అడవి దగ్గర ఆపి "You have arrived" (ఇంక దిగండి!) అని మరి మాట్లాడడం మానేసింది. ఆరోజుమాత్రం, చెప్పొద్దూ GPS కొన్న మావారి మీద, అంతకంటే జిప్సి మీద చాలా కోపం వచ్చేసింది. గతిలేక మా స్నేహితురాలు ప్రమోద తో ఫోనులో మాట్లాడి, దారి తప్పానని చెప్పగానే అయ్యో! మీకు GPS వుందనుకున్నానే, లేదా అంటూ 'గోరుచుట్టుపై రోకటిపోటేసినంత' పని చేసింది. ఆ తరవాత అటునుంచి ప్రమోద ఏమంటున్నా నాకు మాత్రం వినిపించుకునే ఓపిక లేదు సరికదా ఆ పరిసరాలు చూస్తున్న నాకు ఇంకొక క్షణం ఆగితే ఏడుపొస్తుందనిపించింది. ఫోను ఆపేసి, గట్టిగా ఉపిరి తీసుకుని అసలు అడ్రస్ ఏమని చెప్పానా అని జిప్సి మొహం చూడగానే తెలిసిందేమిటంటే "Marie Avenue" బదులు ఆ ఊరులో లేని "Mary Avenue" అని చెప్పి మా జిప్సిని ముప్పుతిప్పలు పెట్టానని అర్థమయి, సిగ్గుపడి రూపు రేఖలు లేని నా ప్రియమైన జిప్సిని బ్రతిమాలుకొని ఈ నిర్మానుష్యమైన అడవి నుండి నన్ను సరిగ్గా తీసుకెళ్ళు తల్లీ అని మనసారా ప్రార్థించాను. పది మైళ్ళు మేమిద్దరం ప్రాణ స్నేహితులమైపోయి మొత్తానికి ప్రమోద ఇంటికి చేర్చిన జిప్సికి మనసారా కృతజ్ఞతలు చెప్పాను. మరి నా మాట విన్నా, కారు ఆపగానే "Good Bye" అన్న ముక్తసరి మాట వినగానే అలసట లేక పోయినా, జిప్సికి ఈసారి నిజంగానే నామీద కోపం వచ్చిందనిపించింది. నాలుగు గంటలు దాటాక తిరిగి మాఇంటికి బయలుదేరినప్పుడు జిప్సీ మామూలు గొంతువిన్నాక నామీద ఆమెకు కోపం తగ్గినట్టనిపించింది. మళ్లి స్నేహితులమయ్యాం.

ఇంతకీ నాపోరు పడలేక మూడేళ్ళ క్రితం GPS కొన్నది మావారే. నా స్నేహితులు కమల, విమల, లలితగారు GPS బజారులో ప్రవేశ పెట్టగానే కొనడమేకాదు, కనపడినప్పుడల్లా GPS కొన్నాక అసలు అది లేకుండా ఇంతకాలం ఎల్లా గడిపామో అన్నట్టు మాట్లాడుతూ వుంటే నాకూ కూడా ఆ సుఖాన్ననుభవిద్దామని మావారిని పదేపదే అడిగి కొనిపించుకున్న మాట వాస్తవమే! మావారూ మాత్రం ఇనాటికీ పాతికేళ్ళక్రితం AAA (Automobile Association of America) నుంచి తెచ్చుకున్న maps, Triptik తోనే గడిపెయ్యగలరని గట్టిగా చెప్పగలను. ఆ మాటకొస్తే జిప్సీ వచ్చాక అసలు ఈమధ్య AAAకి వెళ్లడం మానేశాం. అక్కడ maps ఉన్నాయో లేదో మరి GPSలు వచ్చాక! నా జ్ఞాపకాలు AAA ఆఫీసు కెళ్ళిన రోజులలో మాట, మనతో మాట్లాడే మనుష్యులు ఉంటారు. ఓపికతో మన కష్ట సుఖాలు, మంచి చెడ్డల గురించి కనుక్కుంటూ, అప్పుడప్పుడు జోక్స్ కూడా చెప్తూ దగ్గర స్నేహితులయిపోతాం అక్కడున్న పది నిముషాలు. అమెరికా, కెనడా దేశాలలో కారులో ఏ ప్రదేశానికి వెళ్ళాలన్నా, బయలుదేరిన దగ్గరనుండి, (తరువాయి 8 పేజీ లో)

## మెఱపులు: మానవ దురాశ, జంతునాశము

వేమూరి వేంకటరామనాథం

"ఆశ " అన్నది మానవునకు సహజం. "ఇది కావలెనన్న" తపన సాధారణంగా అందరి లోను ఉంటుంది. అది మితి మించిన రీతిని ఉంటే, దానిని "దురాశ" యని వర్ణించ వచ్చును. "దురాశ" అన్న పదానికి శబ్దరత్నాకరములో "వ్యర్థమైన ఆశ" అని ఉంది. "ఆశ" "వ్యర్థమైన" యన్న పదం ఆ గ్రంధం ఊరకే వాడలేదు. కొంతగా మనసును ఆలోచనాగగనంలో విహరించనిస్తే, అది స్వచ్ఛ మైన విహారంగా సల్పగల శక్తి మానవునకు ఉంటే, ఆ నిఘంటువులో, తెలుపబడిన యీ అర్థానికి గల నిక్కమైన అభిప్రాయం విశదం అవుతుంది.

అసలు "ఆశ" యే వ్యర్థమైనదని సద్బుద్ధి గలవారు, ఐహిక – ఇచ్ఛలకు పగ్గం పట్టగల వారు అభిప్రాయపడతారు. భగవద్గీతలోని అనేక శ్లోకాలలో మఱల వక్కాణించబడిన మూలసందేశం ఒంట పట్టిన వారికి ఈ విషయం సూక్ష్మగ్రాహ్య మనుకుంటాను. "నీ విధి నీవు నిర్వర్తించు, కాని దాని ఫలం కోసం తాపత్రయ పడవద్దు" అన్న సూచన ఆ **ఉద్గ్రంథములో** స్పష్టంగా గోచరమవుతుంది. పని చేయటం నీవంతుగాని దాని ఫలితం కోసం తాపత్రయ పడటం అసమంజసం అన్న స్పష్టసందేశం గీతాశ్లోకా లెన్నింటిలోనో విశదీకరంచ బడింది.

"ఆశ" యెడ మానవునకు ఏర్పడవలసిన దృక్పధమే యీ రీతిని గీతా విచక్షణకు లోనైనప్పుడు, అది "దురాశ" యైనప్పుడు ఎంత అవాంఛనీయమో సులభంగా మన మనసులకు తట్టుతుంది. "ఆశకు" నిశ్చయమైన అధికారం (హక్కు) లేని వైజ్ఞానిక సందర్భంలో "దురాశ"కు స్వచ్ఛమైన మానవజీవనపధంలో స్థానం ఏమి ఉంటుంది? అణచుకొనలేని ఆశకే స్థానం ఉండరాని ఆంతరంగిక సందర్భంలో "వ్యర్థ" మైన ఆశ పట్ల యీ ప్రశ్న మరింత తీక్షణమవుతుంది గదా.

ఈ వ్యాసం మానవుని ఆశ ఎంతటి నాశనానికి కారణ మవుతుందో ఒక జంతు – ఉదాహరణ సందర్భంలో విశదీకరించ ప్రయత్నిస్తుంది. రైనాసరస్ అనే పెద్ద జంతువును ఉదాహరణార్థం తీసికొని యీ చర్చ సాగించుదాం. దీని కొమ్ములు పొడుగైనవి, ఎన్నో విధాల అనితరమైన సహజ –ప్రకృతి సిద్ధమైన – ఘనత గలవి. అంతేకాదు – దాని దురదృష్టవశాత్తు – ఆ కొమ్ముకు అంగడిలో ప్రాముఖ్యం ఉంది, అనగా దానికి ""అమ్మకము విలువ" ఎంతో ఎక్కువ. అది అనితర లభ్యత కలది అవటమే కాక, దానికి వైద్యదృష్ట్యా చాల వైశిష్ట్యం ఉన్నదని ప్రజ గమనించారు. ఇది ఎంత వఱకు నిశ్చయంగా సమ్మతి యోగ్యమో వైద్య పరిశోధకులు వాదిస్తూనే ఉన్నారు. అయినా ఎన్నాళ్ళుగానో చెలరేగి యున్న అభిప్రాయాల కారణంగా ఈ కొమ్ముకు అంగడి విలువ ఎక్కువగా వుంది. ఇటివలి అంగడి విశేషాల రీత్యా, "New York Times, Aug. 26, 2011 (పేజీలు 1- 3) సూచించినట్లు, ఈ రెండు కొమ్ములు 200,000 డాలర్లకు పైగా అమ్మకపు విలువ కలిగి యున్నవి.

పౌండు బరువునకు 45,000 డాలర్లు "నల్ల అంగడి" లో (బ్లాక్ మార్కెట్) ఇవి గడించ గలవని అనుభవజ్ఞులు అంటున్నారు. అనగా బంగారం కంటే ఎక్కువ విలువగలదన్నమాట రైనో కొమ్ము. మరొక విధంగా చెప్పవలె నంటే, కొకెయిన్ వంటి మత్తు పదార్థాల "నల్ల అంగడి" ధర కన్నా చాల విపరీతమైన విలువ కల్గినదని అనుభవజ్ఞులు సూచిస్తున్నారు.

క్రమంగా రైనో సంబంధ మైన (కొమ్ముల వంటి) వస్తువుల ఎగుమతి వ్యాపారం మీద తీవ్రమైన ఆంక్షలు ప్రభుత్వములు విధించటం వలన ఈ వ్యాపారం సరస మార్గాలలో జరుగక, దొంగ బాటలలోకి మళ్లడం తో ఆ వస్తువుల లభ్యత అసులభమై, వాటి ధరలు మరింత గా ఆకాశం వంక ఎగురుతున్నాయి. అంతేకాదు, పట్టుబడకుండా – అడవులలో రైనో కొమ్ములను సంపాదించ నుంకించే ప్రముఖులు వాటిని క్రూరంగా లాగటం తో ఆ జంతువుల తలలు నెత్తురు గుంటలవటం సంభవిస్తోంది. రైనో దొంగలు తమ "లూటి తో – పట్టుబడే ముందు – పారిపోవ ప్రయత్నిస్తారు; ఆ కారణంగా ఆ నెత్తురు కారే జంతువులు పాపం అలాగే జవసత్వాలు కోలుపోయి అంతమందుతాయి. ఈ విషాద పరిస్థితిని ప్రభుత్వాలు, పరిశోధకులు గమనిస్తున్నారు. 2010 లో ఒక్క దక్షిణ ఆఫ్రికాలోనే సుమారు 333 రైనోలు ఈ కారణంగా

చచ్చిపోయినాయని బ్రిటన్ లోని పరిశోధకులు – రైనో రక్షణ సంబంధులు – అంచనా వేశారు; 2011లో ఇంకా దాదాపు సగం సంవత్సరం ముందున్నప్పుడే – ఈ సంఖ్య 260 దాకా వచ్చిందని అంటున్నారు.

రైనో కొమ్ముల సంబంధమైన వస్తుసంపద – మ్యూజియంలలో ఉన్నది – చాల చోట్ల దొంగల పాలు అవుతున్నట్లు గమనిస్తున్నాము – ఉదాహరణకు, బెల్జియం, జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ, పోర్చుగల్, స్వీడన్ ల లో. ఎంతో ప్రత్యేకప్రయత్నంతో, శ్రమతో వస్తుప్రదర్శనశాలలు సేకరించియున్న రైనో సంబంధిత వస్తువులు ఈ దుస్థితికి లోనవుతున్నాయి.

ఈ వ్యాసం ప్రధాన అంశానికి వద్దాం. ఈ విధమైన అక్రమ సంఘటనలు, విపరీత చౌర్యాలు, దౌష్ట్యాలు, మానవుని (అవి సలిపే దుష్టుల) దురాశ వలన సంభవిస్తున్నాయి; వాటి ప్రస్ఫుట ఫలితం జంతునాశం.

ఈ రైనో ఉదాహరణను ముగించేముందు మరొక దురదృష్ట కరమైన ఉదంతం నివేదిస్తాను. యూరప్ లో ఒక ప్రదర్శనశాలలో (మ్యూజియం) కొమ్ములు నరుకబడిన (దొంగిలించబడిన) రైనోను గూర్చి ఆ శాల – అధికారులు కొంతగా తర్కించుకొని – దానిని “బోడి” గానే ఉంచాలా, మరేమి చేయాలి అని – చివరకు ఈ విధమైన నిర్ణయానికి వచ్చారు: దానిని ప్రదర్శనలోనే ఉంచుదాం; కాని దానికి అసహజమైన కొమ్ములు చేయించి తగిలించుదాం; అయితే అవి సహజసౌందర్యంతోనే కనపడటం వల్ల తిరిగి దొంగలు వాటిని – భ్రమతో – విరుగ కొట్టుకు పోతారేమో అన్న భయం వలన, ఒక ప్రకటన తగిలించారట ఆ రైనో ప్రక్కనే: “ఇవి కృత్రిమ మైన కొమ్ములు“ అని!

ఇది ఒక విధంగా విచారకరమైన పరిస్థితియే గాని, ఒక చిన్న సందేహం నాకు పొడగట్టుతున్నది. ఆ “ప్రకటన” ను ‘దొంగలు” విశ్వసిస్తారా, లేక ఇది నిజమో కాదో చూతామని ఎప్పటిలాగానే ఆ కొమ్ములు తెగ కొట్టుకొని పోతారా? వారికి అనవసరంగా ఈ తతంగం ఎందుకు అని తోచదా, అని మనం అనుకొనవచ్చును; కాని వారు అమ్మే “కొమ్ము” లన్నీ నిజంగా సహజమైన వేనా? కాదని వారికీ తెలుసు, అది మరొక మోసం, వ్యాపార రీత్యా. ఈ వ్యాస శీర్షికలోని “దురాశ” అన్న శబ్దానికి ఇది మరొక విశదీకరణ.

ఒక చిత్రమైన అంశం. కొన్ని జంతువులు మానవునికన్న బలం అధికంగా గలవే. సాధారణంగా మనం అనుకుంటాం. బలం ఎక్కువ ఉన్న ప్రాణులను బలం అంతకు తక్కువగా ఉన్న ప్రాణులు ఎలా పట్టుకొని తమ యిచ్ఛ వచ్చినట్లు వాటి శరీరాలకు, కొన్ని ప్రత్యేక అంగాలకు, కీడు కలిగించగలవు, అని. నిజమే. కాని వాటిని పట్టుకొని లొంగతీసే కిటుకులు మానవునకు తెలుసు, వానికి గల ఉపాయబలంతో – (వివేక ప్రజ్ఞ కాదని గమనించండి); ఆ కిటుకులను తప్పించుకొనే ఉపాయాలు చాల జంతువులకు అనేక సన్నివేశాలలో తగినంతగా లేవు. చివరకు మానవుడు తన ప్రజ్ఞ చాల దాన్నట్లు లొంగ తీసు కొన దలిచిన జంతువులకు ఏదో విధంగా మత్తు కల్పిస్తే, తన పన్నిక మరింత సులభంగా నిర్వర్తింప బడుతుంది. ఆ దురవస్థను తప్పించుకొనే తెలివిగాని, ఉపాయంగాని అన్ని జంతువులకు తనతో సమానమైన తూకం లో ఉండక పోవచ్చును.

ఈ దుస్థితి తెలిసియే యన్నట్లు ప్రభుత్వములు క్రమంగా జంతుసంరక్షకము లైన చట్టములను ప్రవేశపెడుతూనే ఉన్నాయి. అయినా, వీటిలోని యే కొలది త్రోవలనో దుర్వినియోగం చేసికొనియో, లేక అసలు చట్టానికి, ప్రభుత్వ సిబ్బందికి, అందకుండా ఏదో ఉపాయం పన్నియో, దురాశ ప్రేరేపించే దౌష్ట్యం గల వ్యక్తులు తమ అ – సాంఘిక ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ఇవి పసిగట్టిన ఇరుగుపొరుగు వారు –భయం లేకుండా – ధర్మం మీద కన్ను బఱపి – వారిని బైటపెట్టి ప్రభుత్వశిక్షలకు లోను చేయాలి. అనేక కారణాల వలన ఇది సంభవం కాదు.

ఇంత సక్రమ నైతికధోరణి సంఘ జీవితం లో పెంపొంద వలెనంటే, అతి ప్రధానమైన ఆవశ్యకత ఒకటి ఉంది: సమాజంలో – వ్యక్తి బాహుళ్యం – ఇలాంటి నైతిక పథం మీద తగినంతగా దృష్టి, ఉత్సాహం ఉండాలి. ఈ వాక్యం వ్రాయటానికి సులభమే కాని, అది పాటించగల సంఘాలెన్ని ఉన్నాయి, అన్న ప్రశ్న మనం నిష్పాక్షికం గా గమనించాలి. ఈ ప్రశ్నను కొంచం లోతుగా ఎదుర్కొంటే, ఒక సమస్య మన మనసులకు తట్టక పోదు.

వాదరీత్యా సరియేయైనా, వాస్తవిక ప్రపంచం లోని మానవ బాహుళ్యం యొక్క ప్రవర్తన వైవిధ్యం గమనిస్తే, ఈ విధమైన సంఘ శ్రేయస్కర విధానాలను ధనాశ తో ఆటంకపఱచే వర్గం ఉండకపోదు; సంఘశ్రేయస్సుకు దోహదమిచ్చే ఆంక్షలను తమ స్వంత ధనాశకు లోబఱచుకొని, చట్టాలను కాగితానికి అందం కూర్చే మాత్రంగానే ఉండేట్లు చేయగల వ్యక్తులు సంఘంలో ఉంటారు గదా. మానవుని స్వార్థం వలన సంఘానికి వాటిల్లే దుష్ఫలితాలను ఒక రంగంలోని ఉదాహరణతో ఈ వ్యాసంలో సూచించాను. జంతువుల నాశం వలెనే ఎన్నో దురదృష్ట గర్భితమైన ఫలితాలకు మూలకారణం మానవుని స్వార్థం అని తిరిగి ఉద్ఘాటన చేస్తున్నాను. అది ఫలవంతంగా అణచబడితే గాని సంఘానికి – తక్కిన జీవకోటికి- నాశనకర పరిస్థితులు నిరసించవు.

ఈ వ్యాసంలోని మూలకోణం ప్రసరించి పరిశీలిస్తే ఇంకా కొన్ని ఉదాహరణలు మనకు విదితం కాకపోవు – జంతునాశం మించి.

---

**(దారి దేవత తరువాయి)** చేరాలనుకున్న ప్రదేశానికి దారి చూపడ మే కాక, దారిలో చూడవలసిన ప్రదేశాలు, రాత్రిపూట దిగడానికి మోటల్స్, హోటల్స్ అన్నీ TRIPTIK ద్వారా చూపిస్తూ సహాయం చేసేవారు. మా అమ్మాయిలు చిన్న వయస్సులో మాతోబాటు AAA ఆఫీసుకి సరదాగా వస్తుండేవారు. మరి మా జిప్సీకి మాత్రం నేనెవరో ఈనాటికి తెలియదే అనే నా విచారం.

మరో విషయం. ఆరోజులలో మాప్ చూసుకుని సరదాగా ప్రయాణం చేద్దామని కారులో ఎక్కినా, కొంత సేపయ్యాక, మావారు డ్రైవ్ చేస్తూ, మాప్ చూసి చెప్పు వచ్చే ఎగ్జిట్ ఏమిటని అడగడం మామూలు. అ ప్రశ్నఎన్నిసార్లు విన్నా నేను ఖంగారుగా మాప్ నీ అటు ఇటు తిప్పి ఏదో పోగోట్టుకున్న దానిలా అసలు ఎక్కడున్నామో తెలియక, తెలీదంటే మావారేమంటారో అని భయపడుతూ, వెంటనే కనబడిన ఊరు, ఎగ్జిట్ చెప్పేసి తప్పుకుందామనుకుంటే అంత సులభం కాదని తెలిసిపోతుంది. ఎందుకంటే, మావారు పొద్దున్నే మాప్ లో డైరెక్షన్స్ క్షుణ్ణంగా చూసి, గుర్తు పెట్టుకుంటారేమో, నా గొంతులోనే తెలిసిపోయేది మావారికి, నాకు మాప్ చూడడం కానీ, తూర్పు, పడమరలు, ఉత్తర, దక్షిణాల వంటి దశ దిశలు మాప్ లో చూడడం అసలు తెలీదని. చివరికి మావారూ అనకోడని మాట అనడం నాకు కోపం, ఉక్రోషం, ఉడుక్కోవడం ఒక్కమారుగా రావడం మా మూలే! ఇంతకీ మావారు పదేపదే అనే మాటేమిటి అంటే "మాప్ చూడడం ఎప్పటికి నేర్చుకుంటావుట", అనగానే అవమానంతో బాటు కోపం రావడం మామూలే. ఏముంది, ఆ తరవాత ఒకరితో ఒకరు మాట్లాడకుండా చేరవలసిన చోటుకు చేరడం కూడా కార్యక్రమంలో భాగమే.

పార్టీలలో మగవాళ్ళు ఆడవాళ్ళ మాప్ చూడడం గురించి ఏం మాట్లాడేవారో కానీ, ఆడవాళ్ళు మాత్రం కలిసినప్పుడు, మగవాళ్ళ గురించి, దారి తెలియక పోయినా తెలిసినట్టు మాట్లాడతారని. తీరా దారి తప్పితే ఒప్పుకోరు సరికదా ఎంత దూరం అయినా డ్రైవ్ చేస్తూ పోతారు గాని, దారిలో కారు ఆపి, కనబడిన వారిని దారి చెప్పమని అడగడానికి అభిమానం అడ్డువస్తుందనీ నవ్వుకుంటూ చెప్పుకోవడం చాలా సార్లు విన్నాను. అందుకేనేమో దారి తప్పి, కొంత డ్రైవ్ చేసి మరి లాభంలేదని తెలియగానే భర్తలు, భార్యలని ఒక్క సారి ఆ కనబడే గాస్ స్టేషన్ లో అడిగిరా మనం ఎక్కడు న్నామో, ఎటు వెళ్ళాలో అని తప్పుకుంటారు. చీర నలగకుండా చేరవలసిన చోటికి సక్రమంగా, తక్కువ సమయంలో వెళ్లాల నుకునే ఆడవారికి మొహమ్మాటం తక్కువనే చెప్పాలి ఈ విషయంలో. GPS ధర్మమా అని, ఈ రోజులలో, ఆడవాళ్ళం భర్తలచేత మాట పడకుండా వెళ్లవలసిన చోట్లకి ధైర్యంగా, గర్వంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోతున్నాం. ఇక GPS ధర్మమా అని "సర్వేడ్రైవరాః సుఖినో భవంతు" అన్నటు కారు ప్రయాణాలు వాదప్రతివాదనలు లేకుండా సుఖవంతమవుతున్నాయి.

నేను మాత్రం ఈ వ్యాసాన్ని మా దారి దేవత "జిప్సీ"కి అంకితమి స్తున్నాను.

## Roopa Nampally

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

## *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

-

“East by West”

Neehar Peri, 8th Grade (Dayton, NJ)

Alex looked at the message. The statement of his mission was simple. All he had to do was to deliver some documents to the CIA Headquarters at Langley. It was a sensitive operation and of high priority as per his boss. No mission was that simple, Alex thought.

Alex Parker was a youthful, energetic agent in his late twenties. He was the youngest special agent in the entire bureau. Alex wasn’t like the stereotypical James Bond from Her Majesty’s secret service. He wore a clean black suit. He strode into the Metro with elegance and purpose. With each passing moment, Alex had the urge to look back. He reached for his holster and made sure the safety was on his gun was on. He suspected someone is following him. “I am being far too paranoid” Alex thought to himself. But in his profession one can never be too cautious. It was four O’ clock in the morning. The train station was silent, cold and empty. Every footstep resonated through the station. The slick tiles are illuminated under the massive fluorescent lights. Alex found a cozy metal bench and took a seat. A row of bright lights stood on posts along the station, vigilant, waiting for the sun ascend. Finally, the train going towards New York came to a screeching stop. Alex boarded the third compartment marked first class. He stepped inside to find it to be empty. There was no sign of any passengers, or an attendant. He quickly found a comfortable corner seat and dozed off as the train picked up the speed. The next stop was the New York Penn station. No one boarded along with him. He felt safe and dozed off into a deep sleep.

***

“Where is he? Is he in this train?” Yuri asked. “I’m sure of it.” Ian replied. He flashed a picture of Alex at Yuri. As they went from compartment to compartment, as they spotted Alex.

“It’s in one of his bags” They proclaimed in unison. Yuri and Ian spoke in hushed voices.

“Do we need to knock him out?” asked Yuri, positioning the butt of his pistol. “No, it is fine, he’s already asleep. Just tie his shoe laces together.” “Whatever you say Ian”, Yuri taunted. They searched through all of his bags to find absolutely nothing. “Check his pockets!” Ian hissed in Russian. “Careful. Don’t wake him up”

As Yuri slowly opened Alex’s jacket pocket and found a sealed envelope. He pulled out the paper and examined it. This is it. Ian thought. The paper was as delicate as a doll. The parchment smelled old and musty. Ian tucked it away into the back pocket of his jeans. Alex awoke with a jolt. All of his senses rushed towards him. He was unable to understand what was unfolding right in front of him. At first Alex was dazed. He vigorously wobbled his head and shook off his shock. Both Russian KGB agents looked at each other and ran. Alex got up and lunged after them, but toppled on his face as the snarled shoe laces sent him down. It took exactly two minutes for Alex to untangle his shoes and started sprinting. He had never run so fast in his entire life. By that time the Russian agents took advantage of the slowing train at a bend, and had jumped out the train and into the woods.

Alex was back to his seat. Alex had lost the one thing that mattered most. What should he do now? Thoughts and plans filled his mind as he paced around his seat. He had to tell someone, whether the director or the president. Alex was clueless. While he was pondering, he found a piece of paper between the seats. It looked odd and seemed out of place. He picked it up and didn’t understand a word printed on that paper. He pocketed that small piece of paper.

***

At the next station, Alex got down with the belongings. When he called Langley, he was told to follow the KGB agents to Moscow and retrieve the documents. Within hours, Alex took next flight to Moscow, with the information on Yuri and Ian provided by the FBI. He was told that they were sighted in Dulles International Airport, Virginia, on their way to Moscow.

“This is going to be fun.” Alex muttered sarcastically. “I have no clue where to start”, he mused.

***


Alex stretched and yawned, as the tires hit the tarmac in Domodedovo Airport in Moscow. He collected his bags and called a cab. This new language sounded strange. His thick Texan accent wasn’t doing him any good in Europe. Where would a couple of KGB agents go with his documents? He pondered. He was wondering how to get a weapon in case he needed one. As opposed to popular belief, espionage and spying was an intelligent activity, not a cowboy act. In any case he didn’t want to storm a highly protected military base or a sensitive area without a weapon. He needed a backup. He produced a small gray mobile which he turned on and scrolled through the contacts. Nothing came in handy. He contacted the number he was given by Langley. It rang, but no one picked up. He left a message. He had nothing to do until he was contacted. All he could do was to wait for the call. He leaned back on the seat and closed his eyes.

***

“We have gotten the required documents, sir”. Yuri said respectfully. “Good. We will reveal its contents at a later time. Keep it safe and be vigilant. You know it is your responsibility to keep it until tomorrow evening”, replied the man in the dark. Yuri walked back and left.

***

Alex woke with a twitch as the phone was ringing. A pounding headache planted itself onto Alex as he went to the bathroom to wash up. He has to go out to meet an old friend as instructed by the stranger on the phone. He freshened and up put on a causal shirt on his favorite pair of jeans. He took a cab to the outskirts of the city. He walked up to a rickety old shack and gently rang the doorbell. The house looked as if it were ready to cave with one blow. “Igor my friend, I am in need of serious help”, Alex said as soon as he saw the big bear like figure.



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21 Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

ESTHETIC DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

Igor was a strapping man, not much older than Alex. He had a mop of dirty blond hair and had crimson eyes. His olive skin reflected in the sunlight. Igor was an ex-CIA special operative. Igor was the reason World War 3 didn't break out. Alex trusted his life with Igor.

"I need to retrieve the documents, and have no clue where to start.  This is first time I am in the east". Alex briefed Igor as they suited up. When Alex showed Igor the piece of paper he found in the train when the documents were stolen, Igor knew exactly where the documents had landed.

***

Alex and Igor stealthily scaled the north face of the watch tower. Igor disarmed the guard and persevered forward. They entered the main building and quickly found the room marked AUTHORIZED PERSONEL ONLY. Each step seemed like an earthquake in the silent hallway. Igor climbed up the stairwell and skillfully pickpocketed the key to the safe room from a nearby dozing guard. Igor tossed the key card towards Alex. Alex silently told Igor to stand guard at the door. Alex dashed in, avoiding the lasers and staying out of sight of the focal point of the security cameras. He quickly snatched the documents and slithered back to the entrance. Igor and Alex doubled back through the hallways and jumped down from the watch tower. Once they were out of earshot they both agreed to go back to the hotel room. Minutes passed as the Moscow skyline was glistening in the twinkling night. They stepped out, and paid the cabbie. As they entered the hotel they were greeted by a police officer and ushered to the top floor penthouse.

Alex was surprised to see his director and the commander of the KGB.

"Well done", the director of the CIA congratulated Alex, "you passed the test and are selected for a joint operation in Iran. You go to Tehran with Igor and wait for our instructions", director told Alex


KGB Commander seemed to be perplexed. "How did you know where to look for…" he didn't complete his sentence. Alex produced the item he had found in the train. The KGB commander was speechless.

It was a Pizza Hut delivery receipt, with the address.

---


వెంకన్న ఓ చైనా అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఓ ఏడాది తరవాత ఆ అమ్మాయి మరణించింది . కంటికీ మింటికీ ఏకధారగా ఏడుస్తున్న వెంకన్నని సముదాయించడానికి వచ్చిన పక్కింటాయన ఇలా అన్నాడు "నే చెప్పలా వెంకన్నా .. చైనా సరుకు చాలా కాలం మన్నదని. చెబితే విన లేదు .. ఏం చేస్తాం. మనకి వారంటీ లేదంతే."


---











Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2830607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

## ఉదరనిమిత్తం ...

చింతపల్లి గిరిజా శంకర్

**మే, 1962**

బెజవాడ ప్లాట్ ఫాం యధా ప్రకారం రద్దీగా వుంది. రోహిణి కార్తె ఎండలు మండిపోతున్నాయి. ఏదోపనిమీద చెన్నై వెళ్ళాల్సొచ్చింది. ఆ రోజుల్లో ఇప్పటిలాగా రిజర్వేషన్స్, ఏ.సి చైర్ కార్లూ వుండేవి కావు. ట్రైన్ ప్రయాణానికి రెండు మూడు రోజులు ముందునించి బాదం పప్పు అవీ తిని, కసరత్తులు చేసి భుజబలం పెంచుకునేవాళ్ళం. ట్రైన్ లో ఎక్కడమంటే చాలా చలాకీగా, చురుగ్గా వుండాలి. నకులిడిలాగా ఎంతో మెలకువగా చాకులాగా ఎక్కేసి సర్దుకుని కూచోవాలి. బెజవాడ ప్లాట్ ఫాం ఎప్పుడూ రద్దీగానే వుంటుంది. మామూలు తరగతి ప్రయాణీకులకి వెయిటింగ్ రూమ్స్ అంటూ వేరే వుండవు. అందరితోబాటే ఆ వడగాలిలో అరవై కోట్ల జనభా అంతా ఆ ప్లాట్ ఫాం మీదే వున్నట్టు ఒకటే రొద. రైలు పట్టాల దగ్గర్నించి దుర్గంధం. మన భారతీయుల జన్మహక్కు... రైలు పట్టాలని పాయిఖానాలుగా గా వాడుకోవటం. ఇంతలో ఒక భావి భారత పౌరుడు ఆడవాళ్ళున్నారనికూడా బెరుకు లేకుండా నిలబడి, సిగరెట్టు పీలుస్తూ పట్టాల మీద మూత్ర విసర్జన చెస్తున్నాడు.

ఎండకి దాహం వేస్తోంది. అక్కడ వేడి "చల్లని త్రాగే నీరు" తాగి అక్కడ ఒక ఫాన్ కింద చతికిల పడ్డాను. కాఫీ .. చాయ.. సమోసా ... సిగరెట్... అరుపులు , కూలివాళ్ళ అరుపులు జనాల గందరగోళం ... రణగొణ ధ్వని .. మిగిలిన కాలుష్యం తొ బాటు ధ్వని కాలుష్యం గూడా. వచ్చే పొయే రైళ్ళు కూతలూ నేపథ్య సంగీతం గూడా అందిస్తున్నాయి.

ఇంత నానా బీభత్సం లో అక్కడొక ఆడమనిషి ఒక ఏడాది పిల్లనుకుంటా పొత్తిలో పెట్టుకొని, ఈ గలభా ఏమీ పట్టనట్టు కమ్మగా నిద్ర పోతోంది. ఇంత రొదలో ఎంత కమ్మగా పడుకుంద్నని ఆశ్చర్యపొయాను. ఇంతలో ఆ పాప నిద్ర లేచి "అమ్మా" అని అరిచింది. ఆ తల్లి వెంటనే నిద్ర లేచి పిల్లని ఒళ్ళోకి తీసుకుంది. కూలీల అరుపులూ, రైళ్ళ కూతలూ, జనం గోల ... ఇవేవీ ఆమెను లేవగొట్టలేకపోయాయి. అంత సందడిలోనూ ఆ పాప గొంతు ఠకామని ఆమెను లేపింది. మాతృదేవోభవ!

రిజర్వేషన్ లేదు. కూచోటానికైన చోటు దొరుకుతుందో లేదో. పురాణాల్లో వరాల కోసం, ఋషులూ ఇత్యాది కొన్నాళ్ళు కూచొని, నిలబడి కొన్నాళ్ళు, ఒంటికాలిమీద కొన్నాళ్ళు తపస్సు చేసేవాళ్ళు. దానికన్నా మనం, చేసేదేమైనా తక్కువా? నేనుకూడా కార్యార్ధినై వెళ్తుంటిని -- భగవంతుడా! నిలబట్టానికైనా చోటు దొరకనియ్యవయ్యా -- అని ప్రార్థిస్తున్నాను.

ఉన్న సందడి చాలదన్నట్లు, రకరకాల వికలాంగులూ సకలాంగులూ, ఆడ , మొగ, పిన్న పెద్ద, అడుక్కునేవాళ్ళు రకరకాల యాసలతో, పాటలతో గందరగోళం చేస్తున్నారు. డబ్బులిస్తే మాకు స్వర్గం ఒస్తుందని ఆశీర్వదిస్తున్నారు. ఇవ్వకపోతే నరకం ఖాయమని హామీ ఇస్తున్నారు. కొంతమంది, అశుభ్రంగా వుండి మీదమీదకి వచ్చి దాదాపు ముట్టుకునే బతిమలడుతున్నారు. కొందరు మడి కట్టుకున్న పెద్దలు చీదరించుకుంటున్నారు. ఎక్కువమంది దానం చెయ్యటం లేదు. నీతులూ, శాపనార్థాలే పంచి పెడుతున్నారు. నాకు గుంటూరు లో శంకర్ విలాస్ దగ్గర కుష్టు రోగులు గుర్తుకొచ్చారు. వాళ్ళూ అలాగే మీదమీదకి వచ్చేవాళ్ళు డబ్బాలు మోగించుకుంటూ. వేసుకున్న ఇస్త్రీ చొక్కా ఎక్కడ మైల పడిపోతుందోనని కాసిని డబ్బులు వాళ్ళకిచ్చి పరిగెత్తేవాళ్ళం.

అడుక్కోడం భారతీయ సంస్కృతిలో ఒక కళగా జీవం పోసుకుందనుకుంటాను. పూర్వకాలం సన్యాసులు, "భిక్షాందేహి కృపావలంబనకరీ మాతా అన్నపూర్ణేశ్వరీ" అని పాండిత్యంతో దేవభాష లో అడుక్కునేవాళ్ళు. అతిధిదేవోభవా అని మన వేదాలే ఘోషిస్తున్నాయి గదా. దానం చేసేవాళ్ళు ఎంత ఎంత గొప్ప లోకాలకిపోతారో అని చాలా గ్రంధాలు గోలపెడుతున్నాయి కదా. అడుక్కోవటంలో ఆరితేరిన కోవిదులు ఎన్ని రకాలుగా అడుక్కుంటారో, అదే రకంగా ఇవ్వని పిసినార్లు గూడా రకరకాలుగా లేదని చెప్పడం నేర్చుకున్నారు. "భోజనాలు కాలేదబ్బీ" అంటారు భోజనాలకి ముందు, భోజనం చేస్తూంటె "చెయ్యి ఖాళీ లేదబ్బీ" అంటారు. అయిపొయాకయితే, "భోనాలయిపోయాయబ్బీ" అంటారు. కొంతమంది వెయ్యకపోగా



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

- ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
  We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

- ***The Atmosphere is one that your child likes and you like.***
  Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

- ***The Doctor always communicates with the patient and parent.***
  You always receive clear, consistent and understandable communication ... Every Visit!

- ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
  We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

- ***You receive assistance with insurance and payment plans.***
  We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: Guardian, United Concordia, Horizon, MetLife, Aetna, Cigna and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

-

తిట్టిపోస్తారు. వెనకటికెవడో అన్నట్టు "అమ్మా! బిచ్చం వెయ్యక పోతే మానె, కుక్కనికట్టెయ్యండమ్మా" అని. అడుక్కుతినే వాడి హోదాని బట్టి ఆ చర్యకి విలువ కడతారు. “దసరా మామూలు” అనేది తెలుగు జాతీయమైపోయింది. “బక్షిస్”, “చందా”, “మీ సంతోషం”, “విరాళం”, “కట్నం” - ఇవన్నీ అడు క్కోవటంలో వివిధరకాలే. "చందా" అనేది సంస్కృతం నుండి వచ్చిందట. చందా ముదిరితే "విరాళం" అవుతుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగి" ఇప్పుడే కాఫీకి వెళ్ళా"డంటే పార్టీతో “లావాదేవీ” లకెళ్ళా డన్న మాట.

ఒకసారి గుంటూర్ లో మంచి ఎండాకాలం. రోడ్డుపక్కన సోడా బండివాడు అప్పుడె వచ్చి గడ్డీ గాదం సర్దుకుంటున్నాడు. ఇంకా బేరం బోణీ కాలేదు. ఇంతలోనే ఒక ర(భ)క్షక భటుడు హఠాత్తుగా మెరుపులాగ వచ్చి చెయ్యి జాచాడు. బండివాడన్నాడు "అయ్యా! ఇప్పుడే వచ్చానయ్యా ఇంకా బోణీ కాలేదు" అని నసుగుతున్నాడు. పోలీసు అంటాడు "నువ్విప్పుడొస్తేమాత్రం, నేన్నీకోసం రెండు గంటల నుండీ వేచి వున్నాను" అని లంచం .. అదే మామూలు తీసుకునిపోయాడు. దీన్నే "ఘరానా అడుక్కోవడం" అంటారు. అసలు ప్రపంచంలోఇట్లా దరిద్రనారాయణో హరి అని వాళ్ళకి దైవత్వాన్నంటగట్టి వాళ్ళని ప్రోత్సహించే దేశం ఇంకెక్కడన్నా వుందా! ఇంకో దేశభాషల్లో (భారత భాషల్లో కాకుండా) ఎవరైనా అడుక్కుంటారా అని ఆలోచిస్తూంటే, “Sir! I am a lecturer in Bandar. Somebody stole my purse. Unfortunately I lost all my money. I don’t have anything in my pocket. All I am asking for is two rupees to catch the bus to Bandar. I am so ashamed to do this. But I saw you and look like an educated man. You would understand". అతనికి 30 ఏళ్లు వుంటాయి. మంచి చొక్కా, పాంటూ , టక్ -- నీట్ గా వున్నాడు. కళ్ళద్దాలూ, చేతిలో ఇంగ్లీషు పుస్తకం. నా కళ్ళల్లోకే చూసి అడుగుతున్నాడు. నాకు ఓ సంగతి గుర్తుకొచ్చింది. ఒక సారి నేను హైస్కూల్లో చదువుకుంటున్నప్పుడు, ఇలాగే బెజవాడ నించి గుంటూరు బస్సులో వెళ్ళాలి. చేతిలో పావలా తక్కువయింది. అక్కడ ఒక ఆసామీ దగ్గరికి వెళ్ళి "అయ్యా! మీ పెట్టె పైన పెడతాను. ఒక్క పావలా ఇయ్యండి" అన్నాను. ఆయన నవ్వి "నాయనా! ఇదిగో" అని ఓ అర్ధరూపాయి ఇచ్చాడు. ఆ సంఘటన గుర్తుకొచ్చి ఆలోచిస్తూంటె మళ్ళీ వినబడింది "Sir please help me sir" నాకు జాలేసింది. బాధేసింది. తోటి చదువుకున్న లెక్చరర్ ఇంత అవమానం పాలైనందుకు. 5 రూపాయల నోటిచ్చాను. ఆయన చాలా శ్రావ్యంగా thanks చెప్పాడు చమర్చిన కళ్ళతో.

**జూలై 1963**

అదే బెజవాడ platform అదే నంబరు. అదే Madras వెళ్ళడానికి నేను wait చేస్తున్నాను. వర్షాలు మొదలయ్యాయి. కంపు ఎక్కువైంది. మామూలు మోతలతోపాటు ఈగల మోత గూడ ఎక్కువైంది. మళ్ళీ నాకు reservation లేదు. అలాగే భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఇంతలో వెనకనించి గొంతు వినబడింది. "Sir! Please give me two rupees. I lost my purse, I am a lecturer ..." వెనక్కితిరిగి చూద్దునుకదా.... "వాడే" అదే కళ్ళజోడూ అదే ఇంగ్లీషు లో అడుక్కోవడం. నన్ను వాడు గుర్తు పట్ట లేదు. నాలాంటివాళ్ళు రోజుకెందరో వాడికి. నేను మాత్రం వాణ్ణి ఎన్నడూ మరవను.

నా చెవిలో **“ఇంగ్లీష్ పువ్వు”** పెట్టాడు కదా.

---

“మీ కొట్లో కలర్ టీవీ లు వున్నాయా?” కొట్టువాడితో అన్నాడు వెంకటప్ప. “వున్నాయి సార్“ సంతోషం గా చెప్పాడు కొట్టువాడు. “అయితే ఓ పసుప్పచ్చ టీవీ ఇవ్వు.” అన్నాడు వెంకటప్ప. “ఆ .. “, గుడ్లు మిటకరించాడు కొట్టువాడు.

***

డిటెక్టివ్ పుస్తకాలు చదవడం మొదలెట్టాడు వేంగళప్ప. ముందు పది పేజీలు వదిలేసి మధ్యలోంచి చదవడం చూసి అదేమిటని అడిగాడు వేంగళప్ప స్నేహితుడు. “మొదటి పేజీ నుంచి చదివితే క్లయిమాక్స్, ఒక్కటే సస్పెన్స్. ఇల్లా మధ్యలోంచి చదివితే స్టార్టింగ్ కూడా సస్పెన్సే”, అన్నాడు వేంగళప్ప.

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

## కాశ్మీర దీపకళిక

- డా. వైదేహి శశిధర్

ఏ సాహిత్య ప్రక్రియకైనా మొదట ఉండాల్సిన లక్షణం చక్కగా చదివించగలిగే లక్షణం. గొప్పసాహిత్యానికి ఉన్న లక్షణం మళ్ళీ మళ్ళీ చదివించగలగటం, చదివిన ప్రతిసారీ మన ఆలోచనల్లో జొరబడి భాగమవగలగటం.

నాయని కృష్ణ కుమారి గారి “కాశ్మీర దీప కళిక” నిస్సందేహంగా చక్కగా చదివింపజేసే పుస్తకం. 2008 లో ఇంగ్లీష్ తూలికకు నాయని కృష్ణ కుమారి గారి మీద వ్యాసం రాయమని నిడదవోలు మాలతి గారు అడిగినప్పుడు ఈ పుస్తకం మొదటిసారి చదివాను. పుస్తకం పేరు లోని అందం నన్ను ఆకర్షించి ఈ పుస్తకం చదవాలనే ఆసక్తిని కలుగజేసిందని ఒప్పుకోక తప్పదు. తను లెక్చరర్ గా పనిజేసే కాలేజీలోని విద్యార్థినులను తీసుకుని రచయిత్రి మొదటిసారిగా కాశ్మీర్ యాత్రకు వెళ్ళినపుడు, ఆమె తన యాత్రానుభవాలను, ఆలోచనలను నమోదు చేసిన ట్రావెలోగ్ గా ఈ పుస్తకాన్ని చెప్పవచ్చు. ట్రావెలోగ్ ల సాహిత్య పరిమితులు చిన్నవి. ఒక్కొక్కసారి అవసరమే అయినా నిస్సారమైన వివరాల తో ట్రావలోగ్ లు పఠనానందానికి అడ్డు వస్తాయి. అయితే, చెయ్యి తిరిగిన రచయితలు తమ కథన నైపుణ్యంతో, చక్కటి సృజనాత్మకశైలితో దానిని అధిగమించగలరు.

"మధ్యాహ్నం ఎండ గంజిపెట్టిన నూలు గుడ్డలా ఫెళఫెళలాడుతుంది..." అన్న ఒక అందమైన వాక్యంతో కథలా మొదలయ్యే ఈ పుస్తకం ఆద్యంతమూ ఆసక్తికరమైన కథనంతో సాఫీగా సాగుతుంది. మొట్టమొదటి సారి కాశ్మీర్ చూడబోతున్నానన్న సంతోషం, పదిమంది తరుణ విద్యార్థినుల బాధ్యతను నెత్తికెత్తుకున్న గాంభీర్యం, పదిరోజులు కుటుంబానికి దూరమవుతున్నందుకు సుంత బేలతనం, కొత్త ప్రదేశాల విశేషాలను వివరంగా చెప్పాలనే ఉత్సాహం, వీటన్నింటినీ భేషజం లేని సుందరమైన, సరళమైన శైలిలో చెప్పటమే కాకుండా తరచుగా తళుక్కుమనే భావుకత ని కథనం లో అనాయాసంగా ఇముడ్చుకున్న ఆహ్లాదకరమైన పుస్తకం కాశ్మీర దీపకళిక. రచయిత్రి స్వయంగా కవయిత్రి కూడా. ప్రయాణం చేస్తున్నంత సేపూ తనలో కలిగే భావసంచలనాన్ని పాఠకులతో పంచుకుంటుంది. ఎంత అందమైన

యాత్రకైనా ప్రారంభంలో ఉండే అనివార్యమైన హడావుడి, చికాకు, మానసిక అస్థిరత ఈమె ప్రయాణం మొదటలో వర్ణించిన విశేషాలలో తొంగిచూస్తూ ఉంటుంది.

"దీపాల మసక వెలుగులో జెర్రిగొడ్డులా రైలు ..."... భారంగా జీవితాన్ని వెళ్ళదీసే డబ్బు లేని బహుకుటుంబీకుడిలా ఉంది రైలు. ఎప్పుడూ ఎడతెగని ఆలోచనలతో సతమతమవుతూ పరిష్కారం కనుక్కోలేని అస్థిరచిత్తుడిమల్లే ఊగిపోతుంది రైలు. మెల్లగా కదిలే టప్పుడు చేసే చప్పుడు లో ఏదో జాలి...." "... ఎవరిదో అదృశ్యహస్తం గాఢమైన నల్లరంగు పులిమినట్లు చీకటి....." కొంత ప్రయాణం సాగాక స్థిమితచిత్తంతో ప్రకృతిని పరికించినపుడు వర్ణించిన తీరులో ఆహ్లాదం స్ఫురిస్తుంది.

"వింధ్యశ్రేణిని దాటుకుంటూ పోతున్నది రైలు. తల్లినేల నడుమున పచ్చల వడ్డాణం లాంటి వింధ్యపర్వత బాహ్యరేఖ చూపు ప్రసరించినంతమేరా ఆ చివరనుండి ఈ చివర వరకూ పరచుకుని ఉంది..." "...కొండల ఎత్తుపల్లాలలో అక్కడక్కడా విసిరి నట్లున్న పెంకుటిళ్ళు అందమైన బొమ్మరిళ్ళలా కనిపించసాగాయి...."

"... ఆ కొండల ఆవల అంచున మనంచూడని ఆ భగవంతుడు వాత్సల్యం నిండిన కళ్ళతో చేతులు చాచి మనల్ని దగ్గరగా పొదువుకుంటాడేమోననీ, అంతులేని ప్రేమతో మనల్ని తన గుండెలకు హత్తుకుంటాడేమోననీ...." "చేలగట్లకు కంచెలుగా నాటిన గ్రామఫోన్ పూలచెట్లు విరియ బూచి మనోహరంగా ఉన్నాయి. వాలిపోయిన అందగత్తె పల్చని చెక్కిళ్ళలాంటి మెత్తని రేకులతో నవ్వలేక నవ్వే ఆ పువ్వుల్లో అమ్మాయకమైన శోభ......"

ప్రయాణంలోని వివిధ అంచెలలోని తన విభిన్న భావ సంచలనాలని స్ఫురింపజేసేటట్లు ప్రకృతి విశేషాలను నమోదు చేయటం తో ఔచిత్యం, ఒక సహజత్వం కథనానికి ఏర్పడింది. అలాగే మధ్యలో ఆగ్రాలో దిగి తాజ్ మహల్ చూసినప్పటి ఆమె ఆలోచనలు చెప్పుకోదగ్గవి. తాజ్ లోని పనితనాన్ని, సౌందర్యాన్ని ప్రశంసించదగినవి అంటూనే "అక్కడ ప్రతి అణువునూ నింపి పొంగుతూ ఉండేది. స్మృతి! అనంతరాజకార్యాల మధ్య వ్యగ్రుడైన ఒక మకుటాధిపతి హృదయంలో విశ్వరూపం వహించి చిందులు తొక్కిన ఆయన భార్య స్మృతి. తాజ్ ను చూసినప్పుడల్లా నాకు దాని సౌందర్యం గుర్తుకు రాదు, భర్త మనసులో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న ముంతాజ్ వ్యక్తిత్వం నన్ను కదిలిస్తుంది" అని చెప్తారు. కాశ్మీర్ ని సమీపించేకొద్ది గమ్యాన్ని చేరుకుంటున్న ప్రయాణీకులలో కలిగే ఉల్లాసం ఆమె కథనంలో కనబడుతుంది. మట్టిరంగు, చెట్ల పచ్చదనం, రాళ్ళ నునుపు, మెలికలు తిరిగిన "తవి నది" సౌందర్యం ఏవీ ఆమె దృష్టి దాటి పోవు. శ్రీనగర్ వెళ్ళేదారిలో ఉన్న ఆర్మీ కంటోన్మెంట్ ను, జవహర్ టన్నెల్ ను చూసి దేశభక్తితో, గర్వంతో ఉప్పొంగిన ఆమె స్వగతం మనల్ని మెత్తగా తాకుతుంది.

"స్వార్థరాహిత్యానికి వీరికంటే ఉదాహరణ ఏది? శత్రుపక్ష విచ్ఛేదనం చేసే వీర శార్దూలాలు!" వచనం రాస్తున్నప్పుడు సందర్భంలో ఇమడని, అనవసరమైన కవితాత్మకత ఒక కృతకమైన భావావేశాన్ని, అస్పష్టతను, అయోమయాన్ని కలుగజేస్తుంది. ఈ పుస్తకంలో నాయని కృష్ణకుమారిగారు ఎన్నో అద్భుతమైన, కవితాత్మకమైన మెటఫర్స్ ను, పదచిత్రాలను కాశ్మీర్ సౌందర్యాన్ని వర్ణించడానికి వాడుకున్నా అవి ఆకర్షణీయమైన వచనంలో కథనానికి ఇబ్బంది లేకుండా సున్నితంగా, సహజంగా ఒదిగిపోయాయి.

"శిఖరాగ్రాన విశ్వభర్త కొలువుతీరే మణిఖచిత సింహా సనాల్లా ఉదాత్త గంభీరంగా మెరుగులీనే శిలావితర్దికల రూపం లో ఈ ప్రకృతి రాజసం వెల్లడి అవుతుంది."

"మంచుముసుగు వేసుకుని అవకుంఠిత శిరస్క అయిన కులీన స్త్రీ కిమల్లే కించిద్వినమ్రభావం వెలారుస్తూ ఓ పర్వత శిఖరం..."

"వెండిరేకు నొకదాన్ని భూమి ఉపరితలాన మిక్కిలి నేర్పుగా తాపడం చేసినట్లున్న ఆసరస్సు నిస్తరంగంగా, స్తబ్దంగా శోభిస్తోంది. ఆకాశం మీద విచ్చలవిడిగా పరచుకున్న మబ్బుముక్కలు నీలివీ, తెల్లవీ ఆ నీళ్ళలో ప్రతిఫలిస్తున్నాయి. వెండి రేకు మీద నీలాలూ, ముత్యాలూ పొదిగినట్లు అందాలు చిందిస్తుంది సరస్సు......"

"సగం నీటిలో మునిగి సగం తేలుతూ, నీటి ఒరిపిడికి నున్నబడి మెరుస్తూ పరమేశ్వరుడు ఉదారంగా వెదజల్లిన మరకతమణుల్లా ఉన్నాయి రాళ్ళు. మెలికలు తిరుగుతూ,

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45 AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

నురుగులు కక్కుతూ, అడ్డుబడ్డ ప్రతిశిలా ఖండాన్ని కసిగాట్లు కరుస్తూ పగబట్టిన గోధుమ వన్నె త్రాచులా భాసిస్తుంది ఏరు...."

ఈ పుస్తకం లో కాశ్మీర్ పరిసరాల్లోని చిన్న నదుల కధలు, స్థల పురాణాల ప్రస్తావన ఉంది. వాట్లో నాకు బాగా గుర్తుండిపోయిన కధ అమర్ నాధ్ కు వెళ్ళే దారిలో ఉన్న "నీలగంగ" అనే వాగు గురించిన అందమైన కధ. పార్వతీ దేవి తన ఆకర్ణాంత విశాలనేత్రాలకు మరింతగా కాటుక దిద్దుకోగా ఆమె నయన సౌందర్యానికి, అనంత విలాసానికి ముగ్ధుడైన పరమేశ్వరుడు ఆమె కన్నులను చుంబించినపుడు , ఆయన పెదవులకు అంటిన కాటుకను ప్రక్కన వున్న సెలయేటిలో కడిగితే, ఆ నీరు నీలంగా మారి ఆ సెలయేటికి "నీలగంగ" అని పేరు వచ్చిందన్న మనోహరమైన కధ. మనదేశంలో మౌఖికంగా ఉన్న పిట్టకధలలో కూడా ఎంతటి రసస్ఫోరకమైన ఊహ, దానిచుట్టూ అల్లిన అందమైన కధనం ఉన్నాయా అని ఆశ్చర్యం, ఆనందం కలుగుతుంది!

అందమైన వర్ణనలతో పాటు గుల్మార్గ్, నిషాత్బాగ్, దాల్ లేక్, చార్చినార్, చష్మెషాహీ, పెహల్గావ్, వంటి వారి ప్రయాణపు ప్రతి మజిలీ లోని విశేషాలు, కొద్దిగా కాశ్మీర్ చరిత్ర, ప్రజల జీవన విధానం, నీల గంగ, పంచ తరణి, లిడ్డెర్ మొదలైన వాటి గురించిన స్థల పురాణాలు, విద్యార్ధుల అల్లరిపనులు, ఉల్లాసం, కోపతాపాల తో సహా ఎవరో దగ్గరబంధువు మనప్రక్కనకూర్చుని యాత్రావిశేషాలను ఉత్సాహంగా పూసగుచ్చి చెబుతున్నట్లు ఈ పుస్తకం సాగుతుంది.

ఇంకా చెప్పాలంటే రచయిత్రి తన ఆలోచనలను, అనుభవాలను నమోదు చేసుకున్న పర్సనల్ డైరీలా అనిపి స్తుంది.

(ఈ పుస్తకం ప్రచురణా కాలం 1978.)

బస్సు వెళ్తోంది. హఠాత్తుగా కనకరావు కేకపెట్టాడు. "బాబూ.. నా పర్సు పోయింది. దాన్లో పదివేల రూపాయలున్నాయి. నా పర్సు నాకిస్తే వారికి వంద రూపాయలిస్తాను" ఏడుస్తూ అన్నాడు. "నాకిస్తే ఐదొందలిస్తాను" మరో వ్యక్తి అరిచాడు. "నాకిస్తే వెయ్యి" "నాకిస్తే రెండు వేలు..." "నాకిస్తే నాలుగు వేలు..." వేలం పాటలా ధర పెరిగిపోతోంది. "అసలెవ్వరికీ ఇవ్వకుంటే మొత్తం నావేగా" అనుకున్నాడు దొంగ జేబు తడుముకుంటూ. (అంతర్జాలం నుంచి)

## పంచవర్ష ప్రణాళికలే ప్రగతికి మార్గమా?

డాక్టరు గవరసాన సత్యనారాయణ

"We are now engaged in a gigantic and exciting task of achieving rapid and large scale economic development of our country. Such development, in an ancient and underdeveloped country such as India, is only possible with purposive planning." - Jawaharlal Nehru

భారతదేశము అగ్రరాజ్యముగా పరిగణింపబడాలని, సెక్యురిటి కౌన్సిల్ లో సభ్యదేశముగా ఉండాలని కోరుకుందాము. అమెరికా, చైనా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సు దేశాల సరసన సభ్యదేశముగా కూర్చోవాలి అంటే భారతదేశములో ప్రజలందరూ సుభిక్షముగా, చదువరులుగా, ఆరోగ్యము కలిగిన ధీమంతులుగా ఉండాలి. ధనికులుగా, ధైర్యశాలులుగా, ఉన్నత విద్యను అభ్యసించిన వారుగా ఉండాలి అంటే, రాజకీయా లతో ముడిపడని, ప్రణాళికాసంస్థ ఉండాలి. ఆ దిశలో భారతదేశాన్ని ముందుకు తీసుకునిపోయేది ప్లానింగ్ కమిషను. ప్లానింగ్ కమిషను వారు పంచవర్ష ప్రణాళికలు రూపొందించి ప్రగతి పధాన పోతున్నారు. ఏవిధముగా? ప్లానింగ్ కమిషను చేయవలసిన ముఖ్యమైన పనులు ఉన్నాయా? అమెరికాలో ఉంటున్న భారతీయులు భారతదేశాన్ని ఉద్ధరించాలని వెనుకటి రోజుల్లో వరదలొచ్చినా, భీభత్సంవొచ్చినా, పాత బట్టలు, పాతసామానులు భారతదేశానికి పంపేవారు. నేటి NRI లు భారతదేశం బాగుపడాలని డాలర్లను పంపిస్తున్నారు. <u>డాలర్లకు బదులు సాంకేతికసలహాలను, స్వచ్ఛంద సేవకులను పంపితే దేశానికి ఉపయోగమని ఈ వ్యాసకర్త నమ్మకం.</u>

1950 సంవత్సరంలో పంచవర్ష ప్రణాళికలను రూపొందించుటకు ప్లానింగ్ కమిషను ఏర్పాటు జరిగింది. భారతదేశములో మొట్ట మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56 సంవత్సరాలు) ను ప్రారంభించాము. న్యాయ, సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రజలందరు సమానమైన హక్కులు అనుభవించేలా భారతరాజ్యాంగంలో 'ఫండమెంటల్ రైట్సు' (ప్రాధమిక హక్కులు)ను పొందుపరచాము. పౌరులందరికీ, ఆడమగ అనే తేడాలేకుండా, సమానంగా జీవనోపాధి కల్పించడం, ప్రజాసంక్షేమం దృష్ట్యా వనరులన్నీ అందరికీ పంచటం, కొద్దిమంది చేతిలోనే డబ్బు పేరుకుని పోకుండా ఉత్పత్తి సాధనాలను (మీన్సు అఫ్ ప్రొడక్షన్) అందరికి అందుబాటులో ఉంచడం ముఖ్యమని ప్లానింగ్ కమిషను పేర్కొంది. ఇప్పుడు 12వ పంచవర్ష ప్రణాళిక (2012-17 సంవత్సరాలు)ను అమలు చేస్తాము. గత 60 సంవత్సరాలలో ప్రజల ఆర్థిక పరిస్థితి బాగుపడింది. జాతీయ ఆదాయము పెరుగుదల మొదటి పంచవర్ష ప్రణాళికలో 2.1 శాతముగా నిర్ణయించినా, వాస్తవానికి అది 3.5 శాతానికి పెరిగింది. ఈపెరుగుదలనే "హిందూ రేట్ అఫ్ గ్రోత్" గా (చీదరింపుగా) వర్ణించారు. మొట్టమొదటి పంచవర్ష ప్రణాళి కలో 2069 కోట్ల రూపాయలను దేశాభివృద్ధికి ఖర్చు చేసారు. ఈ ప్రణాళికను రూపొందించినపుడు, రాబోయే కాలంలో, అభివృద్ధికి పునాదిగా ఉండాలని, యుద్ధంవల్లన, దేశవిభజనవల్లన వచ్చిన నష్టాలను భర్తీచేయాలని చేయాలని, పబ్లికు-ప్రవేటు రంగాలలో సామరస్యము సాధించాలని ఆలోచించారు. అంతేకాని వ్యక్తి సగటు ఆదాయము పెరిగే కార్యాచరణకు పూనుకొనలేదు. వ్యక్తి సగటు ఆదాయము 1951 సంవత్సరములో 250 రూపాయలుగా ఉండేది. ఇప్పుడు 12వ పంచవర్ష ప్రణాళిక (2012-17 సంవత్సరాలు) ను అమలు చేయుటకు రెండు కోట్ల 69 లక్షల రూపాయలు అవసరం. గత 60 సంవత్సరాలలో ప్రజల ఆర్థికపరిస్థితి మెరుగుపడి, వ్యక్తి సగటు ఆదాయము, 2012 సంవత్సరానికి 60,000 రూపాయలుగా పెరిగింది. రూపాయి కొనుగోలు శక్తి 1951 సంవత్సరములో అధికంగా ఉన్నా, 2012 సంవత్సరం లో60,000 రూపాయలు ఆదాయము ఎక్కువేనని ఒప్పుకోవాలి. ఈ గణనీయమైన మార్పుకి కారణం పంచవర్ష ప్రణాళికలే! అందరికి ఆదాయం పెరిగిందా? లేదు! మొదటి పార్లమెంటులో ఎంతమంది కోటీశ్వర్లు ఉన్నారో తెలియదు కాని, శ్రీ ఎ. బి. బర్ధన్ (కమూనిస్టు పార్టీ అఫ్ ఇండియా) వారు 2012 లో చెప్పినట్లు "లోక్ సభలో 543 మంది సభ్యులుండగా, అందులో 353 మంది కోటీశ్వర్లు ఉన్నారని, మన పార్లమెంటును 'కోటీశ్వర్ల


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

**Simhadri M Gupta MD**

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820
Telephone: 732-548-1770; 732-548-1778

81 Veronica Avenue, suite 201
Somerset, NJ
Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations


క్లబ్బు'గా చెప్పుకోవచ్చును. ఈ కోటేశ్వర్లు సామాన్యప్రజల కోర్కెల గురించి పార్లమెంటులో చెపుతారని నమ్మకం లేదు." 'ఇండియా టుడే' పత్రికలో (న్యూఢిల్లీ , అక్టోబర్ 23, 2011) ప్లానింగ్ కమిషన్ డిప్యూటి చైర్మన్ శ్రీ ఆహ్లువాలియా "దేశములో ఆర్ధికాభివృద్ధి వల్లన కొంతమంది ముఖాలమీద చిరునవ్వులు కనిపించవచ్చు కాని, మిగిలిన వారు కష్టాలలో ఉన్నారు," అని చెప్పారు. 'ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మాన్ పవర్ రిసెర్చ్' వారిచ్చిన రిపోర్ట్ లో "భారత దేశములో వనరులు తక్కువ సంఖ్యలో ఉన్నఅధికధనవంతులకు (హెచ్చు) 38 శాత ము, దిగువభాగాన హెచ్చుసంఖ్యలో ఉన్నవారికి వనరులలో తక్కువ (18 శాతము) లభిస్తున్నాయి" అని. ఈ రిపోర్ట్లు వల్లన తెలి సినదేమిటంటే, డబ్బు ఉన్నవారు ఇంకా ధన వంతులు అవుతున్నారు, లేనివారు ఇంకా లేమిలోకొట్టుకు పోతు న్నారని. ప్లానింగ్ కమిషన్ వారు రూపొందించిన ప్రణాళికలలో ఆర్ధిక వనరలు అందరికి సమానంగా లభించే ఏర్పాటు చేయాలి.

**రాబోతున్న యువ ప్రవాహం!**

భారతదేశములో యువకుల సంఖ్య పెరుగుతోందని, దీనివల్లన దేశానికి లాభమని ఆర్ధిక శాస్త్రవేత్తలు చెపుతున్నారు. రాబోయే ౩౦ సంవత్సరాలలో పనిచేయగల యువకులు (18-64 సంవత్స రాలు) ఎక్కువగా ఉండి జాతీయ ఉత్పత్తి పెంచుతారు కాబట్టి, పని చేయలేని పిల్లలు, వయస్సు ముదిరిన పెద్దలు తక్కువగా ఉంటారు కాబట్టి దేశములో ఆర్ధిక ప్రగతి ఉంటుంది. ఎక్కువ సంఖ్యలో ఉన్న యువకులకు ఉద్యోగాలు వస్తాయా? వీరి ఉద్యోగాల గురించి ప్లానింగ్ కమిషను వారి చేసిన ఆలోచన ఏమిటి? ప్రస్తుతం 40 కోట్ల మంది స్త్రీ, పురుషులు కలసి పని చేయుటవల్లన దేశము జాతీయఉత్పత్తి పెరిగింది. వీరికి తోడుగా ప్రతి సంవత్సరం మరొక 70 లక్షలమంది పనివారుగా చేరుతు న్నారు. భారతదేశములో పనిచేయగలనేర్పు(స్కిల్ల్స్)ను కొద్దిమందికే (6-8 శాతం) నేర్పు తున్నారు. ఆర్ధికప్రగతి ఉన్నదేశాలలో (డెవలప్డ్ కంట్రీస్) నూటికి 60మందికి వృత్తి పనుల్లో పనితనం పెరుగుటకు శిక్షణ ఇస్తున్నారు. రాబోయే యువతరాన్నిమంచి పనివారుగా తయారు చేయాలి అంటే పని చేయగలనేర్పు (స్కిల్ల్స్)ను పెంచే సంస్థలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలి.

**వ్యవసాయం ముఖ్యం**

అందరికి ఆహారం లభ్యం కావాలి అంటే వ్యవసాయంపై పెట్టుబడిని పెంచాలి. ఆహార ఉత్పత్తులకు తగిన ధరను ఇవ్వాలి. దేశంలో ఆర్ధిక ప్రగతి 9 శాతం ఉండాలి అని కోరుకుంటే, వ్యవసాయంపై పెట్టుబడి నాలుగు శాతమే ఉండాలని ప్లానింగ్ కమిషను నిర్దేశించింది. పిల్లలకు పోషకాహారము లేక

దుర్బలులుగా ఉన్నారని ఒక ప్రక్కన చెపుతూ, మరొక ప్రక్కన వ్యవసాయంపై చిన్నచూపు చూడటం దేశప్రగతికి వ్యతిరేకం. వ్యవసాయరంగములో తగిన లబ్ది లేక, పల్లె ప్రజలు పట్టణాలకు తరలి పోతున్నారు!

**ప్రజల ఆరోగ్యం**

12వ పంచ వర్ష ప్రణాళికలో జి.డి.పి. (గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్) లో 2 శాతం డబ్బును ఆరోగ్యంరంగంపై ఖర్చుచేస్తారు. అందరికి ఆరోగ్య భీమా పథకం బదులు, తక్కువ ఖర్చుతో లభించే ఆరోగ్యసేవలను ప్రోత్సహిస్తారు. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (NRHM) ద్వారా పల్లె ప్రజలకు ఆరోగ్య సేవలను అందించాలని ప్రయత్నం. నగరాలలో, ప్రైవేటు రంగంలో, ఐదు తారల ఆసుపత్రులు మిలమిల లాడుతున్నాయి. వీటికి సమానంగా ప్రభుత్వరంగంలో ఒకటో, రెండో ఆసుపత్రులు కనిపిస్తున్నాయి. పల్లెల్లో ఐదుతారల ఆసుప త్రులు నిర్మించాలి. పల్లెల్లో అధు నాతన ఆసుపత్రుల నిర్మాణంపై ప్లానింగ్ కమిషను వారి దృష్టి పెట్టాలి.

**అందరికి చదువు**

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో చదువుకున్నవారు నూటికి 17 ఉంటే, 12వ పంచవర్ష ప్రణాళిక కాలమునాటికి చదువుకున్న వారి శాతం 74కి చేరుకుంది. ఇది గర్వకారణమే అయినా నూటికి నూరుపాళ్ళు, అంటే అందరికి చదువు వచ్చినపుడే మనం గర్వ పడాలి. అప్పుడే పంచవర్ష ప్రణాళికల వల్లన లాభము చేకూరుతుంది. 'ద రైట్ టు ఎడ్యుకేషన్ ఏక్ట్ ' ప్రకారం 6-14 సంవత్సరాల మధ్యన ఉన్న బాలబాలికలకు ఉచిత విద్యాబోధన గరపాలి. ఈ చట్టము అమలు చేయటం వల్లన అందరికి చదువు వస్తే మనం సంతోషించ వలసిందే!

**విద్యుత్ సరఫరా**

విద్యుత్ సరఫరా లేనిదే, ఫ్రిజులలో ఉన్న మందులు, శీతల గిడ్డంగులలో నిల్వ ఉంచిన రొయ్యలు, చేపలు పాడవుతాయి, పంటలు పండించుటకు నీరును తోడే విద్యుత్ మోటర్లు ఆగిపో తాయి, చిన్నపరిశ్రమలలో లేతులు తిరగవు, బడిపిల్లలు పరీక్ష లకు చదువుకొనుటకు అవ కాశం ఉండదు, నడుస్తున్న రైళ్ళు ఆగిపోతాయి. పెద్ద పరిశ్రమలు వారంలో మూడు రోజులే పనిచేసే దుర్దశకు చేరుకున్నాయి. ఒక్క గుజరాత్ రాష్ట్రము తప్పించి అన్ని రాష్ట్రాలలో విద్యుత్ కొరత ఉంది. విద్యుత్ కొరత గురించి ప్లానింగ్ కమిషను ఆలోచించినట్లు కనిపిం చడం లేదు. రాబోయే ఇరవై సంవత్సరాలలో అవసరమగు విద్యుత్ ను ఎలా ఉత్పత్తి చేయాలో ప్లానింగ్ కమిషను ఆలోచించాలి.

**మేధా సంపత్తి**

భారతీయులు ప్రపంచవ్యాప్తంగా, నిపుణులుగా, అన్నిరంగాలలో ఉన్నారు. 'ప్రవాసి భారతీయ దివస్సు' అనే సభకు 1,500 డెలిగేట్లు 2011 సంవత్సరములో 51 దేశాలనుండి వచ్చారు. భారతదేశ అధ్యక్షులు వచ్చి 'ప్రవాసి భారతీయ సమ్మాన్' అనే అవార్డులను బహుకరించారు. మేధాసంపత్తి కరువై పోతున్నదని (బ్రెయిన్ డ్రెయిన్) అని భావించవలసిన పని లేదు. అంతర్జాలం (internet) పుణ్యమా అని మనవారు ఏదేశములో ఉన్నా భారత ప్రగతికి తోడ్పడతారు.

**References:**


1. Economic Development and Nonalignment (1956). Jawahal Lal Nehru, from a speech in Washington, D.C., December 18, 1956, printed in the U.S. Department of State Bulletin, January 14, 1957, pp. 49-50.
2. http://planningcommission.nic.in/
3. Trends of National Income in India. http://www.scribd.com/doc/26474828/Trends-of-National-Income-in-India
4. http://en.wikipedia.org/wiki/Economy_of_India
5. http://www.firstpost.com/politics/parliament-at-60-how-rich-are-ournetas-311074.html
6. For a people's Parliament. Editorial, May 15, 2012. http://www.thehindu.com/opinion/editorial/article3419027.ece
7. http://en.wikipedia.org/wiki/Poverty_in_India
8. Population Dynamics in India and Implications for Economic Growth. David E Bloom. Harvard University Program on the Global Democracy of Aging. January 2011. http://www.hsph.harvard.edu/pgda/WorkingPapers/2011/PGDA_WP_65.pdf
9. Rural employment stratagies for India. Mother Service Society, Pondicherry. http://www.mssresearch.org/?q=rural_employment_strategies_for_india
10. 12th five-year plan will give health sector a shot in the arm: Montek Singh Ahulawalia. http://health.india.com/news/12th five-year-plan-will-give-health-sector-a-shot-in-the-arm-montek-singh-ahulawalia/
11. The Right to Education Act. http://www.unicef.org/india/education_6144.htm
12. http://en.wikipedia.org/wiki/Pravasi_Bharatiya_Divas.

-

# BALACHANDAR JAYARAMAN


**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**




**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com
**Wholesale distributors of:**
***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

## కొత్త స్నేహితురాలు

**అఖిల అన్నదానం, డెస్ విల్, న్యూజెర్సీ**

రమ వాళ్ళు రెండు వారాల కిందట కొత్త ఇంట్లోకి మారేరు. అంతకు ముందు మారిస్ టౌన్ లో ఉండే వారు. ఇప్పు డు బ్రిడ్జ్ వాటర్ కి వచ్చేరు. రమకి ఇది పెద్దగా ఇష్టం లేదు. సమ్మర్ హాలిడేస్ అయిపోయాయి. ఆరోజు మంగళవారం రాత్రి. మర్నాడు పొద్దున్న స్కూలు మొదలుఅవుతుంది. రమకి పొద్దున్న ఐదు గంటలకే మెలకువ వచ్చేసింది. కొత్త ఊరు, కొత్త బడి, అవడంవల్ల బడికి వెళ్ళాలంటే రమకి చాల భయమేస్తోంది. స్కూలుకి తయారు అయింది కాని రమ ఇంటి బయటకు వెళ్ళ లేదు.

"నాన్నా! నేను స్కూలుకి వెళ్ళను. నాకు చాలా భయమేస్తోంది. అక్కడ నాకు ఎవరు స్నేహితులు లేరు. ఇవాళ మానేసి రేపు వెళ్ళోచ్చా?" అని అడిగింది. అప్పుడు రమ నాన్న గారు, " అలా భయపడకూడదమ్మా. ఒకటి రెండు రోజులు కొత్తగా ఉంటుంది గాని తరవాత అలవాటవుతుంది. నీకు బడిలో కొత్త స్నేహితులు దొరుకుతారు. నువ్వు బ్రేవ్ గర్ల్ కదా! పద ఇవాళ నేను కారులో దిగబెడ తాను." అని ధైర్యం చెప్పి స్కూలుకి తీసుకుని వెళ్ళేరు.

రమ బెదురుతూ క్లాసులోకి వెళ్ళింది. ముందర వరుస లలో చోటు లేనందువల్ల వెనక వరుసలో ఉన్న కుర్చీలో ఒంటరిగా కూర్చున్నది. మిగతా పిల్లలు అందరు నవ్వుతూ మాట్లాడు కుంటున్నారు. ఇంతలో గంట మ్రోగింది. టీచర్ క్లాసు మొదలు పెట్టేరు. అప్పుడు ఒక అమ్మాయి తరగతిలోకి వచ్చి రమ పక్కన కూర్చుంది. ఆ అమ్మాయి కూడా తన లాగే భయపడడం రమ గమనించింది. క్లాస్సు అయిపోయిన తరువాత రమ అమ్మాయి వైపు తిరిగి, "నా పేరు రమ. నేను ఈ ఊరికి, ఈ బడికి కొత్త. నీ పేరు ఏమిటి? నువ్వు ఎక్కడ ఉంటావు?" అని అడిగింది. ఆ అమ్మాయి "నా పేరు మిత్ర. నేను కూడా ఈ ఊరికి, ఈ బడికి కొత్త. మేము బుష్ రోడ్డులో ఉంటాము." అంది. ఆ మాట వినగానే రమ ముఖం వెలిగింది. "అవునా! మేము కూడా బుష్ రోడ్డు మీదే ఉంటాము! అయితే మనము బడి అయిన తరువాత హోమ్ వర్క్ చేసేసి చక్కగా ఆడుకోవచ్చు." ఇప్పుడు రమ భయం అంతా మాయం అయిపోయింది. ఎంతో హాయిగా అనిపించింది. మొదటి రోజునే ఒక కొత్త స్నేహితురాలు దొరికింది.

బడి అయిన తరువాతా బస్సులో రమ, మిత్ర పక్కపక్కన కూర్చున్నారు. బస్సు దిగుతూ "మా ఇంటి నెంబర్ ఇరవై రెండు. నువ్వు హోమ్ వర్క్ చేసుకున్న తరువాత మా ఇంటికి వస్తావా?" అని మిత్ర అడిగింది. "ఇంటికి వెళ్ళేక మా అమ్మని అడిగి నీకు ఫోన్ చేస్తాను. నీ ఫోన్ నంబరు ఇస్తావా? నా ఫోన్ నంబరు నీకు ఇస్తాను!" అని రమ సమాధానం చెప్పింది. ఇద్దరు ఫోన్ నంబర్లు తీసుకు న్నాక ఎవరి ఇంటి వైపు వాళ్ళు నడవడం మొదలెట్టారు.

పొద్దున్న చాల దిగులుగా బయలుదేరిన రమ ఇప్పుడు ఆనందంగా పరిగెత్తుకుంటూ ఇంటికి వెళ్ళింది. ప్రొద్దున్న వున్న భయం అంతా ఎగిరిపోయింది. సంతోషంగా ఇంటికి వచ్చిన రమని చూసి వాళ్ళ అమ్మ, నాన్న హాయిగా నవ్వుకున్నారు.

(చి. అఖిల బ్రిడ్జివాటర్ గుడి లో ప్రతీ ఆదివారం జరిగే తెలుగు స్కూల్ విద్యార్ధిని. మరియు శ్రీమతి రాధ కాశీనాథుని శిష్యురాలు.)

-

## రైలు

వెలుతురు నిండిన కళ్ళు
తళుకులీనే తడి చెక్కిళ్లు
పాదరసం తాగిన రైలు
పాదాలకు మట్టి సోకనీక
సాధన చేసిన సాంద్రారణ్యాల
తీయని పాటను బాధగా
మైదానాల్లో,
మహా నగరాల్లో  వినిపిస్తుంది.
సాదర హస్తాలను
సాగర కెరటాలను విడిచి
ముసక రూపాలను
ఇసుక జ్ఞాపకాలను తుడిచి
వేసవి రంగుల
పొగలను చిమ్ముతు
ఎగిరే పళ్ళెంలా
దూసుకు పోతుంది.

**- తమ్మినేని యదుకుల భూషణ్**

## కలువ -జాబిలి

నీలాలనింగి నెలరాజు,
ఇలలోని కలువల
దివ్యానుబంధం కమనీయం
అవ్యాజ ప్రేమాను బంధం
నయనానందం!
అందాల అంబరాన అల్లరల్లరిగా
తళుకు బెళుకు తారల జేరి,
విహరించు వెలుగుల రేరాజు
తన విలాసవినోదముల గని,
వలపుటూహల ఈసుజెంది
ఉసూరను కలువల నలరింప,
నడిరేయి నెలరాజు ప్రతిబింబమై
మున్నీట తడిసి మెరసె
విరహతాపాన వేగు కలువ గూడి
వలచి వలపించి మురిపింప
మధురానుభూతుల తేలి
పరవశించె నంత కలువ భామ

**- కామేశ్వరి భమిడిపాటి**

## ఉక్కు గోడల వెనుక

పోత పోసిన ఉక్కు గోడలివి
గాలి దూరలేదు
కాంతి జోరబడలేదు
నిట్రమైన మందపాటి గోడలివి
ఏ ఎలుక కన్నం పెట్టలేదు
ఏ పిచిక గూడు కట్ట లేదు
కిటికీ ల్లేని బారు గోడలివి
నీ తలకాయ నాకు కనిపించదు
నా తలకాయ నీకు దొరకదు

**- ఇంద్రాణి పాలపర్తి**

## సంభవామి ...

మదమెక్కిన ప్రభుతకు అంకుశాన్నై
అణగారిన ప్రజలకు ఆశాజ్యోతినై
జన ఘోషతో – జయ హేషతో
వచ్చే నేనెవరో తెలుసా?
నా పేరే విప్లవం
నా తీరే చైతన్యం

**- దివాకర్ పేరి**


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

# RDS Service Center

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**


## మన కూచి పూడి.. మన శైలజ



"ఏ దేశమేగినా ఎందుకాలి డినా పొగడరా నీ తల్లి భూమి భారతిని" అని పాడుకో వటమే కాదు, దానిని మన మనసు నిండా నింపుకోవాలి. మన దేశఖ్యాతిని ఖండాంతరాలు దాటినా ఎలుగెత్తి చాటాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మంగళ హారతులు పట్టాలి. మన కళా వైభవాన్ని కలకాలం కాపాడాలి. ఇవే లక్ష్యాలతో అమెరికా లో తెలుగమ్మాయి **శైలజ మేడిచెర్ల** గజ్జె కట్టింది. చిన్నతనం నుంచే మన కూచిపూడిపై మమకారం పెంచుకుని మువ్వలనే ముద్దాడింది. నాట్య వినోదమే శైలజ పంచప్రాణాలయ్యాయి. నాట్య వేదమే అణువణువునా నాదమై ఆమెనో నృత్యకారిణి గా తీర్చిదిద్దాయి. కూచిపూడి కళాకారిణి కావాలన్న దివ్యమైన ఆశయానికి గురువు దివ్య యేలూరి శిక్షణ తోడైంది. కూచిపూడి వైభవాన్ని నిలబెట్టేందుకు నిరంతర తపిస్తున్న దివ్య శైలజ సత్ సంకల్పానికి కొండంత అండగా నిలిచారు. తాను నేర్చుకున్న నాట్య కళను శైలజకు పంచారు. లయకే నిలయమై శైలజ పాదం సాగేలా శిక్షణనిచ్చారు. నట రాజ పుత్రికగా తీర్చిదిద్దారు. అమెరికాకు విచ్చేసిన శ్రీ.శ్రీ.శ్రీ. త్రిదండి చిన్న జీయర్ స్వామి ఎదుట మన కూచిపూడి కళా వైభవాన్ని చూపెట్టిన శైలజకు ఆ స్వామి ఆశీస్సులు లభించాయి. బ్రహ్మశ్రీ. సామవేదం షణ్ముఖ శర్మ వంటి వారి ఆశీర్వాదాలు తోడయ్యాయి. అప్పటి గవర్నర్ శ్రీ. జాన్ కోర్జైన్, ప్రస్తుత శాసన సభ్యులు శ్రీ. చివుకుల ఉపేంద్ర లాంటి పెద్దల ప్రోత్సాహం లభించింది. ఎందరో మహానుభావుల దీవెనలతో, ఆశీస్సులతో శైలజ కళామతల్లికి తోరణాలు కట్టిన అమెరికా భారతీయ సంస్కృతిక వేదికలపై ఘల్లు ఘల్లు మంటూ చేసిన నాట్యవినోదం సభికుల మనసులతో ఆనంద తాండవం చేసింది. తాను బిజినెస్ మేనేజ్ మెంట్ చదువుతున్నాకూడా తన కళను ఎక్కడా విడిచి పెట్టలేదు. అమెరికా విశ్వవిద్యాలయాల్లోనూ మన కూచిపూడి వైభవం ఏమిటో శైలజ చూపించింది. అనేక సేవా కార్యక్రమాల కోసం నిర్వహించే నాట్య ప్రదర్శనల్లో కూడా శైలజ నేను సైతం అంటూ పాలుపంచుకుని. తాను నేర్చుకున్న కళను సమాజ సేవకు కూడా ఉపయోగపడేలా చేస్తోంది.

-

**గిన్నీస్ రికార్డులలో కూడా భాగస్వామి:** 2010లో తెలుగునేలపై వేల మంది కళకారులతో మన కూచిపూడి వైభవాన్ని చూపి మన కళకు గిన్నీస్ రికార్డు సాధించి పెట్టారు కూచిభొట్ల ఆనంద్ గారు. ఆయన తలపెట్టిన ఈ మహాత్కార్యంలో శైలజ కూడా ఓ భాగస్వామి అయింది. ఆ అరుదైన రికార్డు సాధనలో తాను ఓ మువ్వగా మారింది. తన నాట్యంతో మెరిసింది. కళా వైభవంలో పాలుపంచు కున్నందుకు, నాదానికి పాదం కలిపినందుకు ఎంతో మురిసింది.

**నలుగురికి పంచుతూ:** మనవేషం , మన భాషా , మన సంస్కృతీ పది కాలాల పాటు పరిరక్షించాలని, భావితరాలకు అందించాలనే సము న్నత ఆశయం శైలజది. అందుకే ఆమె నేర్చుకున్న నాట్య విద్యను చిన్నారులకు, తన గురువు శ్రీమతి దివ్య యేలూరి గారి ఆధ్వర్యంలో నేర్పించటం ఆరంభించింది. తాను అందెల సవ్వడి ఆరంభించిన ఎడిసన్ న్యూజెర్సీ లోని నృత్య మాధవి నాట్యాలయం లో శైలజ రేపటి తరానికి నాట్యం నేర్పుతోంది.

**శైలజ నాట్య ప్రదర్శనలు:** సిలికానాంధ్ర అంతర్జాతీయ కూచిపూడి నృత్య సమ్మేళనం 2008. కాలిఫోర్నియా, అమెరికా; సిలికానాంధ్ర అంతర్జాతీయ మహా బృందగానం 2010, హైదరాబాద్, న్యూజెర్సీ, న్యూయార్క్, కనెక్టికట్ ప్రాంతాలలో, Zalak, TFAS, TLCA, ATA, TANA, NATS, Sruthilaya, TAGDV, TACT, TAWCT, Indian American Festival(9th-12th) వంటి సంస్థలలో ఇచ్చిన ప్రదర్శనల కు అనేక పురస్కారాలు లభించాయి. అంతేకాక, VT Seva, St. Barnabus Hospital, Rotary Club వంటి అనేక స్వచ్ఛంద సంస్థలతో పాటు, Kean University లో, "PSI SIGMA PHI బహుళ సాంస్కృతిక పండుగ" కోసం వరుసగా మూడు సంవత్సరాలు ప్రదర్శనలు ఇచ్చింది. నృత్య మాధవి సమర్పించే నృత్య నాటకా లకు కీలక పాత్రలను చిత్రీకరించటం, చిన్మయ మిషన్ వారి చిన్మయ ఆనంద్ మేళా, మరియు రాగ్ రంగ్ వారి, కల్ కే కళాకార్ లో సోలో ప్రదర్శనలిచ్చేగౌరవం దక్కింది.

**అవార్డులు:** నాట్య ప్రభ, నృత్య ప్రియ (నృత్య మాధవి స్కూల్ అఫ్ డాన్స్, ఎడిసన్, న్యూ జెర్సీ)

**లక్ష్యం:** రాబోయే తరాల వారికి కూడా కూచిపూడి నృత్యాన్ని పరిచయం చేసి నిష్ణాతులను చేయాలన్నది తన లక్ష్యం

---


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

## అమ్మ గోపెమ్మ

**కాశీనాధుని రాధ, డోవర్ , న్యూజెర్సీ**

ఆ మధ్య "మదర్స్ డే" నాడు గుడికి వెళ్ళి, లలితా సహస్ర నామాలు చదువుకుని బయటకు వస్తున్న నాకు, ఎరిగిన పెద్దమనిషొకరు తారసపడ్డారు. యోగక్షేమాలు అడిగేక ఆయన "అన్నట్టు మర్చిపోయాను. హాపీ మదర్స్ డే" అని శుభాకాంక్షలు చెప్పి, అంతటి తో ఆగకుండా "మాతృ దేవోభవ - అంటూ దినచర్య ప్రారంభించే సంస్కారం తో పెరిగిన వాళ్ళకి, ఏడాదిలో ఫలానా రోజునే ఇలా అనాలి అన్న విషయం వింతగా తోచదూ?" అని విశ్లేషణని కూడా జతపరిచారు.

నాక్కూడా "ఈ మాటలో ఎంతో నిజం ఉంది" అనిపించింది. క్రిందకి దిగుతున్న నా దృష్టి గోడకి వేళ్ళాడుతూ, మురిపాల కృష్ణుణ్ణి ముద్దుచేస్తున్న యశోదమ్మ చిత్ర పటం, దాని కింద మరింత ముద్దులొలికేటట్టు రాసిఉన్న "**ముద్దుగారే యశోద ముంగిటి ముత్యము వీడు**" అన్న మాటల మీద పడింది. నిజంగా తల్లంటే యశోదే. చరిత్ర కందని దినాల్లో చిన్న కృష్ణుడి తల్లిగా, తరతరాలుగా చరిత్ర పుటల్లో మరపురాని కొమ్మగా, మాయని బొమ్మగా నిలిచిపోయింది ఈ అమ్మ అనుకున్నాను.

మన భాషలో ఈ కధ ఇలా నిలిచిపోవటంలో ... భావం శబ్దంలో ఒదిగిందో, శబ్దం భావంలో కలిసిందో, అంతుపట్టని రీతిని పరుగులుపెట్టే, తన కవితాప్రవాహానికి ఆధారం, సహజ పాండిత్యమో, భక్తి పారవశ్యమో తెలియకుండా గంటం తిప్పిన పోతన్న చేతి మహిమ చాలా ఉంది. ఈయన అక్షరాలా అమ్మకి భక్తుడు. సమస్త మహోన్నత లక్షణాలకి మూల రూపం అయిన అమ్మల గన్న అమ్మని "**క్షోణిత లంబునస్ నుదురు సోకగ మ్రొక్కి నుతింతు..**" అంటూ మొదలు పెట్టి, నాలుగు పద్యాలలో నోరారా స్తుతించాడు భాగవత పీఠికలో. తరువాత తనతల్లి లక్కమాంబను ప్రస్తుతి చేసాడు. ఈ మాతృభక్తి భావమే యశోదా పాత్ర చిత్రణకి మెరుగులు పెట్టింది.

నిజానికి యశోదమ్మ కృష్ణుని కన్న అమ్మ కాదు పాలిచ్చి పెంచిన గోపాంగన. యోగమాయని కని, ఆ మాయల తెరల లో యశోద, ఆమెతో బాటు గోకులం సమస్తము నిద్రలోకి జారుకుంది. ఇలా నిద్రావస్థలో ఉన్న యశోద పక్కలో "చిన్ని నల్లనయ్యను " ఉంచి చిఱుతపాప రూపున ఉన్న యోగమాయని పుచ్చుకుని తిరిగి చెరసాలకు చేరుకున్నాడు వసుదేవుడు. ద్రోణుడనే వసువును అతని భార్య ధరను, భూలోకంలో మానవులుగా జన్మించండి అని బ్రహ్మ కోరితే ... " **ఆ వైకుంఠుని సేవాభాగ్యం మాకు కలిగేటట్టు వరమిస్తే వెళతాం** " అని అడిగారుట ఆ దంపతులు. దానికి ఆ విధాత తథాస్తు అన్నాడట. వాళ్ళే ద్వాపర యుగంలో యశోద, నందులు.

తన పక్కన పొత్తిళ్ళలో ఉన్న చిన్నిపాపడు - తండ్రి సంకెళ్ళు త్రెంచి, చెరసాల చెరలను వదిలించి, మధురానగరిని మాయానిద్రలో ముంచి, పాపఱేని పడగల నీడన, అర్ధరాత్రి వేళ, ఒదిగి దారిచ్చిన యమునని దాటి వచ్చేడని, ఆ తల్లి ఎఱుగదు. భళ్ళున తెల్లారింది గోకులంలో. నందుడు వేదవిదులను పిలిచి బాలుడికి జాతకర్మలు చేయించాడు. మరి ఆ తల్లి యశోద, ముద్దుల బిడ్డడిని ఒడిలో చేర్చి "నాచిన్ని తండ్రి" అంటూ మురిసిపోయింది. ఈ కృష్ణావతారంలో మాత్రం ఆ విష్ణుమూర్తి, ఆనాటి అదితీపుత్రుడైన వామనుడిలా ఉపనయన వయస్కుడై జన్మించి, "నా భిక్షాపాత్ర ఏది నేను బలిని దానం అడగాలి" అంటూ కాళ్ళల్లో చెప్పులు పెట్టుకుని అడగలేదు. సరికదా ... "మన యశోద చిన్ని మగవాని కనెనట చూచి వత్తము" అంటూ గోపికలు వచ్చి, కానుక లు ఇచ్చి "**జో జో కమలదలేక్షణ! జో జో కృష్ణా**!" అని జోలలు పాడ గా , లోకాలని నిద్రపుచ్చే స్వామి కళ్ళు మూసుకుని నిద్ర నటించాడు.

"**ఏబాములెఱుగక యేపారు గట్టికి బసులకాపరి యింట బాముగలిగె**" (పుట్టుక అనేది లేకుండా ప్రకాశించే ఆ దేవుడికి ఒక పశువుల కాపరి ఇంట్లో జన్మం కలిగిందట.) "ఏకర్మలు లేక యొనయు నెక్కటికిని జాతకర్మంబులు సంభవించె" (కర్మలకి అతీతు డైన ఆ నేర్పరికి జాతకర్మలు జరిగాయట.) "ఏ తల్లి చనుబాలు ఎరుగని ప్రోడ యశోద చన్నుల పాల చొరవ యెఱిగె" (ఏ తల్లి పాలు ఎరుగని ఆ ప్రౌఢునికి (పెరిగి ఉన్నవాడు) ఆయశోదాదేవి చన్నుల పాలలోని మాధుర్యం తెలిసిందట.) (భాగవతం. దశమ స్కంధం. పూర్వభాగం. పద్యం. 193.)

అన్నీ తెలిసిన ఆ భగవంతుడికి అంతా మాయే. అంతా లీలే. కాని ఆతల్లికి మాత్రం తన బిడ్డడు నవ్వే ప్రతి నవ్వు, వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి చేష్టా ఒక అద్భుతము, అపూర్వము అయిన అనుభూతి. దాన్ని కాదనడానికి, త్రోసిపుచ్చడానికి సాధ్యా సాధ్యాలు అంటూ లేని ఆ దేవదేవుడికి కూడా సాధ్యం కాలేదు. అందుకే ఎన్ని వేషాలు వేసి, ఎన్ని మాయలు చూపించినా, ప్రేమ పాశానికి పట్టుబడి, తల్లి ఒడిన పాపడు కావడం తప్పలేదు ఆ జగన్నాటక సూత్రధారికి.

కంసుడి ఆజ్ఞమేరకు, దేవకీనందనుడిని వెదుకుతూ గోకులం చేరింది పూతన. తనకు పాలిచ్చి చంపబోయిన పూతన ప్రాణాలని పాలతో కలిపి లాగేసిన ఆ కృష్ణుడికి దృష్టి తీసి, పాలిచ్చి, పాన్పు పైపరుండబెట్టి, దుప్పటి కప్పి, " ఓ పాపడా! నిద్రపోవ య్యా!" అని జోలపాడి, జోకొట్ట గలిగిన భాగ్యవంతురాలు ఆ యశోద. తన పాపడు బోర్లా పడగానే బ్రాహ్మణులని పిలిచి, సంభావ నలని ఇచ్చింది. పండుగ చేసింది. శకటాసురుణ్ణి సంహరించిన ఆ దుష్టశిక్షకుడు, తన చుట్టూ ఉన్నవారిని మాయ పుచ్చటానికి ఏడుస్తుంటే, ఆ పాపడిని ఎత్తుకుని బుజ్జగించింది. బాలగ్రహం సోకిందని శాంతులు చేయించింది.

ఒడిలో నిదురపోతున్న పిల్లవాడు బరువేక్కేడని కింద ఉంచి, పని మీద వెళ్ళింది. ఇంతలో తృణావర్తుడనే రాక్షసుడు, సుడిగాలి రూపున బాలుడిని చుట్టుముట్టి, పైకి లేపేసాడు. ఆ హడావుడి విని పరుగెత్తి వచ్చి విషయం తెలుసుకుని "ఒక్క నిముషం కింద పెట్టా, ఇంతలోనే ఇలాంటి ఆపద ముంచుకు వచ్చిందే" అని వాపోయింది, దైవాన్ని దూషించింది.

**ఇక్కడం బెట్టితిం దనయుఁ డిక్కడ నాడు చుండె గాలి దా**
**నెక్కడ నుండి వచ్చె, శిశువెక్కడి మార్గము పట్టిపోయెనే**
**నెక్కడఁ జొత్తు నంచుఁ గమలేక్షణ గ్రేపుఁ దొఱంగి ఖిన్న యై**
**పోక్కుచు వ్రాలు గోవు క్రియ భూస్థలి వ్రాలె దురంతచింతయై**

(భాగవతం ,దశమస్కంధం,పూర్వభాగం . పద్యం.268) దూడను కోల్పోయిన గోమాత లాగ పట్టరాని దుఃఖంతో భూమి మీదకి ఒరిగి పోయిందట. మరోసారి, "చప్పుడు చెయ్యొద్దు" అన్న తల్లి గదలింపుకి అలిగి పారిపోతాడు నల్లనయ్య. అలా పారిపోతున్న తనయుడిని చూచి, "నా నవ్వుల విందులు వచ్చారా" అంటూ నవ్వుతూ పిలుస్తున్న తల్లి వంకకి పరుగున వస్తాడు ఆ లీలా మానుష విగ్ర హధారి.

**పుట్టి పుట్టఁడు నేఁడు దొంగిలబోయి మా యిలు సొచ్చి, తా**
**నుట్టి యందక ఱోలుఁ బీఁటలు నొక్కప్రోవిడి యెక్కి చే**
**వెట్టఁ జాలక కుండక్రిందొక పెద్దతూఁ టొనరించి మీ**
**పట్టి మీఁగడ పాలు చేరలఁ బట్టి త్రావెఁ దలోదరీ!**

(భాగవతం. దశమస్కంధం. పూర్వభాగం. పద్యం. 309.) "ఓ యశోదమ్మా! నీ ముద్దుల బిడ్డడు పీటలు, ఱోలు దొంతరలుగా పేర్చి, దాని మీదకెక్కి, అప్పటికి చేతికి అందకపోతే కుండకు చిల్లు పెట్టి దానిలో నుంచి కారుతున్న మీగడ పాలను పట్టుకుని తాగేడు. ఇలా అయితే మేము ఊరు వదిలి పోవాల్సిందే" అంటూ వెన్నలదొంగ ఆగడాలను వినిపిస్తారు గోపికలు. అంతా విని, "**కన్నులు తెరవని మా యీ చిన్నికుమారుని అవ్వ సేయం దగునే? అన్య మెఱుగడు, తనయంత ఆడుచుండు. మంచివాడితడు. ఎగ్గులు మానరమ్మ!**" – అని వాళ్లనే ఎదురు తిరిగి మందలిస్తుంది. మనసులో అనుమానం ఉన్నా ముద్దులకొడుకుని కోపించడానికి మనసు రాదు ఆ తల్లికి. గోపకాంతలు చెప్పిన ఎగ్గులను విని, భయపడుతున్న వాడిలాగా, పరమ సాధువు లాగా, ఆ గడుసు వాడు తల్లి గుండెల్లో తల దాచుకుంటాడు. అన్న, గోపన్నలు వచ్చి, తుంటరికన్నడు మన్ను తింటున్నాడని తల్లితో చెబుతారు. తన ఇల్లు, పరాయిల్లు అన్న తేడా లేకుండా, ఇంటింటా దూరి పాలు వెన్నలు తినే బాలుడు మన్నెందుకు తింటున్నాడో బోధపడలేదు ఆ యశోదమ్మకు. పిల్ల వాడి చెయ్యి పుచ్చుకుని, "**మన్నేటికి భక్షించెదు మన్నియములేలా నీవు మన్నింపవు**?" (అసలు మన్ను ఎందుకు తింటున్నావు? నేను చేసిన నియమాలని ఎందుకు పాటించవు? నేను చెప్పిన మాట ఎందుకు వినవు?" అని విసిగిపోయి, అమాయకంగా అడుగు తున్న తల్లితో ...

**అమ్మా! మన్ను దినంగ నే శిశువనో, యాఁకొంటినో, వెఱ్ఱినో, నమ్మంజూడకు వీరి మాటలు మది న్ననీవు కొట్టంగ వీ రిమ్మార్గమ్ము ఘటించి చెప్పెదరు, కాదేనిస్, మదీయాస్య గం ధమ్మాఘ్రాణము సేసి, నా వచనముల్ దప్పైన దండింపవే.** (భాగవతం. దశమస్కంధం. పూర్వభాగం. పద్యం. 337.) "నా

మాటలు నమ్ముతావా? లేక నన్ను నీ చేత కొట్టించాలనుకున్న వీళ్ళ అబద్ధాలు నమ్ముతావా?" అని అంతటితో ఆగకుండా, తల్లి చెయ్యి పుచ్చుకుని, "చూడు నా నోరు మట్టి వాసన వేస్తోందేమో? అదే నిజమైతే నన్ను దండించు." అని నేరుపులన్నీ నేర్చిన ఆ బాలుడు ఎంతో ప్రేమగా పలికి, తన నోరు చూపించాడు. అంతే....

**ఆ లలితాంగి కనుంగొనె**

**ముఖమందు జలధి పర్వత వన భూ**

**గోళ శిఖి తరణి శశి ది**

**క్పాలాది కరండ మైన బ్రహ్మాండంబున్**

(భాగవతం. దశమస్కంధం. పూర్వభాగం. పద్యం. 339.) బాలుని నోట బ్రహ్మాండాన్ని చూసి సందేహంలో పడిపోయింది తల్లి. ఇది కలా? వైష్ణవ మాయా? అసలు నేను యశోదాదేవి నేనా? ఇది అ సలు రేపల్లె కాదేమో ? అంటూ .. కొంచం ఆలోచించుకుని, "**బాలుని భంగిని ఇతడు భాసిల్లు గాని, సర్వాత్ముడాది విష్ణుడు అగుట నిజము**" అని నిర్ణయించుకుంటుంది. కప్పుకొన్న మాయ తెరలు జారడం చూసిమళ్ళీ మాయ పన్నుతాడు ఆ పరమాత్మ. మోహపు పొరలు కమ్ముకోగానే ఆమె "**సర్వాత్ముడు**" అని అను కోవడం మానేసి, "**నాబిడ్డ**" అని తొడపై కూర్చో పెట్టుకుని ఎంతో మమతతో ముద్దు చేసింది. ఆ యశోదమ్మ జ్ఞాని, భక్తురాలుగా కాకుండా తనని బెదరించి, బుజ్జగించి, ముద్దు మురిపాలలో తేల్చే అమ్మగానే తనకి ఇష్టం అన్నట్టుగా ప్రవర్తించాడు బాల కృష్ణుడు. ఎందుకంటే పాలమీగడలతో బాటు ఎంతో కమ్మని ప్రేమని తినిపిం చింది ఆ అమ్మ. ఈ సందర్భంలో భాగవత కధను తనకు వినిపి స్తున్న శుకయోగితో పరీక్షిత్తుడు ....

**"ప్రబ్బిన భక్తిని హరిపైఁ**

**గబ్బంబులు సెప్పి కవులు కైవల్య శ్రీ**

**కబ్బుదు రఁట హరి పోషణ**

**మబ్బిన తలిదండ్రు లెచటి కబ్బుదురో** "

(భాగవతం. దశమ స్కంధం. పూర్వభాగం. పద్యం. 350) "భక్తి తో హరినికీర్తన చేస్తూ కావ్యాలు వ్రాసే కవులకి మోక్షం ప్రాప్తి స్తుందట. మరి ఆ విష్ణుమూర్తి ఆలనా పాలనా చూసే భాగ్యం కలిగిన వారికి ఏం లభిస్తుందో?" అని అంటాడు. శుకుడి సమాధానం ఎలా ఉన్నా, జన్మాంతం దాకా ఎందుకు? అప్పడే, అక్కడే, ఆవిడ ముంగిటి లోకే వచ్చి కూర్చుంది వైకుంఠం. ఈ జన్మలోనే ముజ్జగాలను పాలించే ఆ వైకుంఠాధీశుని ఒడిలో ఉంచుకుని లాలించే భాగ్యం ఆ ఒక్క లలనేకే అబ్బింది. ఒక నాడు తల్లి యశోద కవ్వం తో పెరుగు చిలికి వెన్న తీస్తోంది. చేరవచ్చి, ఆకలి వేస్తోందని మారాం చేస్తాడు, గారాలు పోతాడు, పేచీలు పెడతాడు కన్నడు. కవ్వాన్ని విడిచి కుర్రవాడిని చేరదీస్తుంది. ఇంతలో పొంగిపోతున్న పాలదుత్తిని పొయ్యి మీద నుంచి దింపడానికి కొడుకుని కింద పెట్టి వెళుతుంది. ఆ పెంకెవాడు తన ఆకలి తీర్చకుండా వెళ్ళిన తల్లి మీద అలిగి కోపంతో కుండ తన్ని పగుల గొట్టి వెన్నతిని పోతాడు. తిరిగి వచ్చిన యశోద బిడ్డ కోసం వెదుకుతుంది. మరో ఇంట్లో రోటి మీద ఎక్కి వెన్న దొంగిలిస్తూ కనబడ్డాడు. యశోదాదేవికి బాగా కోపం వచ్చింది. నేను పిల్ల వాడిని గారాం చేసి పాడు చేస్తున్నాను. భయం పెట్టాలి అనుకుంది. దండించడానికి కర్రపుచ్చుకుని తన కేసి వస్తున్న తల్లిని చూసి, రోటి మించి దూకి పరుగుతీస్తాడు గోపాలుడు. " నీ వేషాలు నా దగ్గర చెల్లవు. నా చేతికి చిక్కకుండా ఎక్కడికి పోతావు" అని వెంటతరిమింది. అతి ప్రాయాస పడి పట్టుకుంది కొడుకుని. నిజానికి అదీ అతని సంకల్పమే.

**చిక్కఁడు సిరి కౌఁగిటిలోఁ,**

**జిక్కడు సనకాది యోగి చిత్తాబ్జములన్**

**జిక్కఁడు శ్రుతి లతికావళిఁ**

**జిక్కె నతఁడు లీలఁ దల్లి చేతన్ ఱోలన్**

(భాగవతం. దశమ స్కంధం. పూర్వభాగం. పద్యం. 381) లక్ష్మీదేవి కౌగిట గాని, సనకాది యోగిజనుల హృదయాల్లో గాని, వేద వేదాం గాలలో గాని ఇమడని ఆ హరి లీలగా తల్లి చేత చిక్కి పోయాడు. అలా చిక్కిన వాడిని నవనీత హృదయ ఆ యశోదకి కొట్టటా నికి చేతులు రాలేదు. అందుకే తాటిని తెచ్చి ఱోటికి కట్టి పడేస్తాను నిన్ను అంది. సరే .. ఎంత పెద్ద తాడు తెచ్చినా సరిపోలేదు. "పట్టి కడుపు పెక్కు బ్రహ్మాండములు పట్టుట ఎరిగేనేని ఏల కట్టు?" (తన కొడుకు పొట్టలో బ్రహ్మాండాలన్నీ నిండి ఉన్నాయని తెలిసిననట్టు అయితే ఎందుకు కట్టాలనుకుంటుంది?) ఎరగక పోవటం ఏమిటి? చూసిందిగా ఇంతకు పూర్వం. కాని ఏం

లాభం? ఆ చూసిన విషయం తాలూకు వాసన లేకుండా ఇంద్ర జాలం చేశాడు మరి బాల వాసుదేవుడు.

ఎలాగైనా కొడుకుని ఱోటికి బంధించాలనే పట్టుదలతో ప్రయత్నిస్తున్న ఆ యశోదకి ఒళ్లంతా చెమటలు పోశాయి, కొంగు జారిపోతోంది. తలలో పూలు నేల రాలాయి. తనని కట్టి పడేయ్యా లనే తాపత్రయ పడుతున్న తల్లి అవస్థని చూసి, ఆమెని కరుణిం చాడు కరుణాసింధువు.

**"బంధ విమోచనుఁ డీశుఁడు**

**బంధింపఁ బెనంగు జనని పాటోర్చి సుహృ**

**ద్బంధుఁడు గావున జననీ**

**బంధంబునఁ గట్టువడియెఁ బాటించి నృపా !**

(భాగవతం. దశమ స్కంధం. పూర్వభాగం. పద్యం . 386) అలా కట్టబడి ఱోలీడ్చుకుని మద్దిచెట్లని కూల్చి నలకూబర మణిగ్రీవు లని శాపబంధ విముక్తుల్ని చేశాడు.

ఇంద్రుడు ఎడతెరపి లేకుండా కురిపించిన ఘోరమైన వర్షాధారల నుంచి గోకులాన్ని రక్షించడానికి గోవర్ధన గిరినెత్తి, లోకరక్షకుడైన గోపాలుడు లోకధర్మాన్ని పాటించి, తల్లి దండ్రుల మీద భక్తి చూపుతూ .. "**రాతల్లి! రమ్మ తండ్రీ !**" అని ముందుగా యశోదను నందుడిని పిలుస్తాడు.

ఆ లోకైక రక్షకుడిని వేయికళ్ళతో కాపాడడమే ఆ మాతృమూర్తి కర్తవ్యం, అతడే ఆమె లోకం. తనను పసివాడిగా భావించి పరిరక్షించాలని నిరంతరం తాపత్రయ పడే ఆ యశోదాదేవిని తన నటనలతో, మభ్య పెట్టటము, మురిపించడమే తన కర్తవ్యం అన్నట్టు ప్రవర్తించేడు బాలకృష్ణమూర్తి.

**సెలగోల పట్టుకుని జల**

**కలశము లోని నీడఁ జూచి కలశ గతుండై**

**సెలగోలఁ బాపఁ డొకఁ డిదె**

**తలచెస్ ననుఁ గొట్ట ననుచుఁ దల్లికి జెప్పెన్**

(భాగవతం. దశమ స్కంధం. పూర్వభాగం. పద్యం . 418) చేత కర్ర పుచ్చు కుని నీటిమడుగు ముందు నిలబడి తన నీడను చూసి, బెదరిపో తూ, అమాయకంగా తల్లితో "నీళ్ళలో ఉన్న ఆ బాలుడు కర్రతో నన్ను కొట్టటానికి వస్తున్నా" డని చెప్పినప్పుడు, తనయుడిని గుండెల్లో పొదువుకుని "భయపడకు అది వట్టి నీడే" అని బుజ్జ గించక మరేం చేస్తుంది ఆ పిచ్చి తల్లి. పిల్లలు పేచి పెట్టి ఏడిస్తే తల్లులు ఏదో సాకు చెప్పి, భయపెట్టి, ఊరుకో పెడతారు కదా. అందరు అమ్మల లాంటిదే యశోదమ్మ.

**భిక్షులు వచ్చెద రేడ్చిన**

**భిక్షాపాత్రమున వేసి బెగడించి నినుస్**

**శిక్షిం చెదరని చెప్పిన**

**భిక్షులఁ గని తల్లి నొదిఁ గి భీతిల్లు నృపా !**

(భాగవతం. దశమ స్కంధం. పూర్వభాగం. పద్యం. 419) "నువ్వు ఏడ్చావంటే భిక్షువులు వస్తారు. నిన్ను వాళ్ళ భిక్షాపాత్రలో వేసుకుని పోయి శిక్షిస్తారు సుమా!" అని భయ పెడుతుంది. నిజంగా వాకిటిలోకి భిక్షువు వచ్చినప్పుడు, భయపడుతూ తల్లి చాటున దాక్కున్నాడుట చిన్నారి కన్నయ్య. చరాచారాలన్నిటిలో తానే నిండి ఉండే వాడికి ఈ లీల ఏమిటి? ఈ మిషతో తన మాతృ మూర్తిని సంతోషపెట్టి ధన్యురాలిని చెయ్యడం కాకపోతే.

లోకాలన్నిటిని లాలించి పాలించి అలిసిన స్వామి బాలకృష్ణునిగా తల్లి యశోదాదేవి ఒడిలో తనివి తీరా సేద తీరాల నుకున్నాడో, లేక పూర్వ జన్మలో బ్రహ్మ ఆమెకు చేసిన వాగ్దానాన్ని మన్నించాలనుకున్నాడో... కారణం ఏదైనా, ఆ యశోదాదేవిని మాత్రం కలంకాలం గుర్తుండిపోయే మాతృమూర్తిగా చేశాడు ఆ హరి. పోతన్నభాగవతపీఠికలో "**శ్రీ కైవల్య పదంబు చేరుటకు**", ఎవరినో కాదు "**మహా నందాంగనా డింభకుని**" ( గోపస్త్రీ చిన్ని కు మారుడిని) శరణు కోరడమే కాదు ఆతల్లి భాగ్యాన్ని ప్రశంసిస్తూ ...


**సంగడిఁ దిరిగెడు శంభుడు**

**నంగాశ్రయ యైన సిరియు నాత్మజు డై యు**

**ప్పొంగెడు పద్మజుడును**

**గోపాంగన క్రియ గరుణవడయ రఖిలేశ్వరుచేస్**

(భాగవతం. దశమస్కంధం. పూర్వభాగం. పద్యం .387) సఖుడైన శివుడు, అర్ధాంగియైన లక్ష్మీ దేవి, పుత్రుడైన బ్రహ్మ కూడా గోపాంగన యైన ఆ యశోదాదేవి లాగ ఆ లోకాధీశ్వరుని కరుణని పొందలేదు - అన్నారు పోతన్న. ఆ కన్నడిని కనురెప్పల్లో దాచుకుని పెంచిన ఆ యశోదమ్మ, ఆ అమ్మని మనకందరికి పరిచయం చేసిన ఆ పోతన్న ఇద్దరు ధన్యజీవులు.



నటసమ్రాట్, పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్,

దాదా సాహెబ్ ఫాల్కే పురస్కార సమలంకృత

డాక్టర్ **అక్కినేని నాగేశ్వరరావు** గారికి

అశీతి (80) సంవత్సర నటజీవిత

# మహోత్సవాభినందన పత్రము

**నటసమ్రాడ్ బిరుదాంకిత!**
**నటరాజవిభూషణశుభనామ పవిత్రా!**
**నటలోకమార్గదర్శక!**
**నటనానందమయహృదయ! నటకులతిలకా!!**

ఎనభై సంవత్సరాల క్రిందట ఏశుభముహూర్తంలో నాటకరంగవేదిక మీరు మీపాదపద్మాన్ని మోపారో గాని, ఆనాట్యకళాలక్ష్మి మీప్రతిభకు పరవశించి మిమ్మల్ని దీవించి, మీయశశ్చంద్రికలలో విశ్వమంతా పులకిస్తుందన్న దూరదృష్టితో క్రమంగా మిమ్మల్ని చలనచిత్రరంగానికి చేరవచేసింది. చలనచిత్రవేదిక మీద ఏశుభముహూర్తంలో మీపాదపద్మాన్ని మోపారోగాని క్రమక్రమంగా మీనటనావిహారం వివిధమార్గాలలో విస్తరించి తెలుగుజాతిని పులకరింపజేసింది. వివిధ చిత్రాలలో వివిధపాత్రల ద్వారా మీనటనావైదుష్యం విజ్ఞానవినోదాలను పంచి ప్రపంచప్రశంసలనందుకొన్నది.

**అక్కినేనివంశజలనిధిరాకా సుధాకర్మా చలనచిత్ర ప్రియహృదయాబ్జప్రభాకరా!!**

చతుర్విధ చిత్రాలలో - అనగా పౌరాణిక చారిత్రిక జానపద సాంఘికచిత్రాలలో నటించి మెప్పించిన మీ తీరు ప్రేక్షకలోకహృదయానందసంధాయకమై, విమర్శకలోక ప్రశంసాపాత్రమై అలరారింది. చెంచులక్ష్మి, మాయబజార్, భూకైలాస్, శ్రీకృష్ణలీల, శ్రీకృష్ణానయుద్ధము, శ్రీరామరాజ్యం మొదలయిన పౌరాణిక చిత్రాలలో మీరు చూపిన నటనాచతురిమ పౌరాణిక చిత్రప్రియులను పరవశింపజేసింది. పల్నాటి చరిత్ర, తెనాలి రామకృష్ణ, అమరశిల్పి జక్కన్న, చాణక్య చంద్రగుప్త మొదలయిన చారిత్రక చిత్రాలతో మీరు చూపిన నటనా ప్రౌఢిమ పండిత జనరంజకమై పండింది. బాలరాజు, కీలుగుఱ్ఱం, రహస్యం, సువర్ణసుందరికథ మొదలయిన జానపదచిత్రాలు వీరరసపోషణలోని మీసామర్థ్యాన్ని నిరూపించాయి. ఇక సాంఘిక చిత్రరాజాలనుగురించి వివరించాలంటే వెయ్యి పుటలగ్రంథానికి సిద్ధపడాలి. ఒక్కమాటలో చెప్పాలంటే అవి సామాన్యలనుండి ధీమాన్యులనరకు ఏకకాలంలో అలరించిన అజరామరాలు. రసనిర్వహణను వివరించే వ్యాఖ్యానాలు. నటనారంగ ప్రవేశాభిలాషులయిన విద్యార్థులకు ప్రమాణసార్యాంశాలు.

**ఆంధ్రచలనచిత్రరంగనభోనభోమణీ! సాంద్రనటనాపరితోషితకళారమణీయరమతీ!!**

భవభూతి మహాకవి "ఏకో రసః కరుణ ఏవ" అని తన ఉత్తరరామచరిత్ర నాటకంలో వివరించాడు. ఆయన దృష్టిలో ఒక్కకరుణ రసమే నిమిత్తభేదాలవలన వివిధరసాలుగా మారుతుందని అతని అభిప్రాయమై ఉంది. అటువంటి కరుణరసం కంఠంలో పలికించగలిగినవాడే మహానాటుడని మహావిమర్శకుల నిర్ణయం. మీ కంఠంలో అవలీలగా కరుణ రంసంపలకటం భగవంతుడు మా కిచ్చినవరం. కనుకనే దేవదాసు, పెళ్లికానుక, మూగమనసులు, మూగనోము, సీతారామయ్య గారి మనుమరాలు మున్నగుచిత్రాలు ప్రేక్షకజగత్తును కరుణరసవాహినిలో ముంచేత్తి మురిపించాయి. ఇంకా ఎన్నో చిత్రరాజాలు నాటికి నేటికి మేటితరగతిలో నిలిచి పరిశీలకుల ప్రశంసాపత్రాల నందుకున్నాయి. ఇక శృంగారభంగిమలు సరేసరి.

**భరతముని హృదయజ్ఞా! భారతీయకాళామర్మజ్ఞా!!**

చిత్రమందిరంలోకి ప్రవేశించిన ప్రేక్షకులకు వారు కోరుకున్న ఆనందాన్ని అందించటానికి ఏయేరసాలను ఎంతేంతపాళ్లు మేళవించాలో మీకు లెస్సగా తెలుసు. కనుకనే ప్రతిపాత్రలోను ప్రతిభామహత్త్వంతో యాత్రలో సువర్ణశిఖరాలను చేరుకుని ప్రజలప్రశంసలతోపాటు ప్రభుత్వసన్మానాలను కూడా పలుసారులు స్వీకరించికళాలక్ష్మికి వన్నెచిన్నెలు పెంచారు మీరు. వివిధసాంస్కృతిక సంస్థలు, విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు మీనటనాకళాపూర్ణత్వాన్ని ప్రస్తుతిరాని సన్మానించి ధన్యత వహించాయి. మీతో కలసి నటించిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, గాయకులు,సంగీతదర్శకులు, సాంకేతికశాఖానిపుణులు తమతమ మధురానుభూతులను పదేపదే పదిమందిలో చెప్పుకుంటూ పరవశించటం మీయశోలక్ష్మికి పరమపూజ.

**డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుగారూ!**

ఏకోననవతి(89) జన్మదినోత్సవాన్ని ఆత్మీయజననయనోత్సవంగా జరుపుకొన్న మీరు, ఇలాగే అష్టోత్తరశత(108) జన్మదినోత్సవాన్ని కూడా జరుపుకొని యావదాంధ్రజాతికి ఆనందోత్సవాన్ని అందించాలని మనసార కోరుకుంటున్నాము.

స్థలము: న్యూజెర్సీ, అమెరికా
తేది: 18.8.2012

ఇట్లు
**నార్త్ ఈస్ట్ ఎన్.ఆర్.ఐ లు**

-




Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

-

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

****************************************************************************

*Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time